




# అక్షర రేఖ


తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

మంగళవారం 9 డిసెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




## నెహ్రూ విశ్వాస ఘాతుకం

- జిన్నా ఒత్తిడికి లొంగిపోయి వందేమాతరాన్ని ముక్కలు చేశారు
- ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందంటూ ముఖ్యమైన చరణాలు తొలగించారు
- సామాజిక సామరస్యం ముసుగులో బుజ్జగింపు రాజకీయాలు చేశారు
- వందేమాతరాన్ని ముక్కలు చేయడంతో చివరకు దేశం ముక్కలైంది
- లోక్‌సభలో ప్రధాని మోదీ ఆగ్రహం
- ప్రత్యేక చర్చను ప్రారంభించిన ప్రధానమంత్రి



## సూపర్ సక్సెస్

**తొలిరోజు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన 35 కంపెనీలు**

- ఇంధన రంగంలోనే రూ.లక్ష కోట్లు.. లక్షన్నర ఉద్యోగాలు
- పదేళ్లలో లక్ష కోట్ల పెట్టుబడి.. తొలిరోజే 41 వేల కోట్ల ఒప్పందాలు: ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్
- డీప్ టెక్ రంగంలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ 75 వేల కోట్లు
- 31వేల కోట్ల పెట్టుబడులకు ఎవ్రెన్/యాక్సిస సంతకాలు
- సల్మాన్‌ఖాన్ రూ.10 వేల కోట్లు.. మేఘా 8 వేల కోట్లు
- వంతారా తరహాలో జూ ఏర్పాటుకు రిలయన్స్ ఓకే
- మై హోం నుంచి గ్లోబల్ కంపెనీల దాకా ఎంవోయూల వెల్లువ.. సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసల వర్షం



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడులు సునామీలా పోటెత్తాయి! తొలిరోజే 35కుపైగా సంస్థలు ఏకంగా రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చాయి! వీటిలో రాష్ట్రంలోని మై హోం, అపోలో గ్రూపుల నుంచి విదేశాల్లోని డొనాల్డ్ ట్రంప్, విన్ గ్రూపులూ ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను ప్రపంచ పారిశ్రామికవేత్తల ముందు ఆవిష్కరించే ప్రధాన ఉద్దేశంతో భారత ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం మధ్యాహ్నం ప్రారంభమైంది. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వేదికపై ఆశీనులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి - మిగతా2లో



## మా విజన్‌కు విద్యుత్తే ప్రధానం

- 2047 నాటికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అవసరమని అంచనా వేస్తున్నాం
- గ్రిడ్‌ల బలోపేతం, డిజిటల్ పంపిణీ లాంటి వాటిపై దృష్టిపెడతాం
- 'ద జస్ట్ ట్రాన్సిషన్ ఇన్‌టు 2047: పవరింగ్ తెలంగాణ
- ఫ్యూచర్' సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్

రాష్ట్రం 2047 నాటికి నిర్దేశించుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ విజన్‌కు విద్యుత్ వ్యవస్థే కేంద్ర బిందువని.. తాము ఎదగడంతోపాటు నలుగురూ ఎదిగేలా బాధ్యతతో ఈ విజన్‌లో ముందుకెళ్లాలని అనుకుంటున్నామని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. పారిశ్రామీకరణ నుంచి జీవన ప్రమాణాల నాణ్యత వరకు నిర్దేశించే విద్యుత్ వ్యవస్థ మార్పు, వాతావరణ చర్యలను కీలక అభివృద్ధి వ్యూహంగా ఎంచుకున్నామని వెల్లడించారు. గ్లోబల్ సమ్మిట్–2025లో భాగంగా సోమవారం - మిగతా2లో



## నేడు ఎస్ఐఆర్‌పై చర్చ

- చర్చను ప్రారంభించనున్న ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ
- చర్చకు 10 గంటల సమయం
- ప్రభుత్వం తరఫున సమాధానం ఇవ్వనున్న న్యాయ శాఖ మంత్రి మేఘ్వాల్


## తెలంగాణ నంబర్ వన్!



- రాబోయే పదేళ్లలో మా ప్రభుత్వ లక్ష్యం ఇదే
- దేశంలో, ప్రపంచంలో అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం
- తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు చేశారు
- చివరకు, 2014లో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో రాష్ట్ర ఏర్పాటు కల సాకారమైంది
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్


హైదరాబాద్

రాబోయే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన.. ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉన్న తెలంగాణ వాటాను 2047 నాటికి పది శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అభివృద్ధి విషయంలో చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలే తమకు ప్రేరణ అని, ఆయా దేశాలతోనే ఇప్పుడు తాము పోటీ పడాలని భావిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్' అని స్పష్టం చేశారు. ఈ ప్రయాణంలో తమకు సంపూర్ణ మద్దతు ఇచ్చి.. రైజింగ్‌లో భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ – 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకోపన్యాసం చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం తర్వాత మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారు. అలాగే, మేం కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలని అనుకున్నాం. ఇందుకు మహాత్మా గాంధీ, అంబేద్కర్, ఇతర రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాం. - మిగతా2లో





## రెండేళ్ల మొండిచేయి

- కాంగ్రెస్ పాలనపై హరీశ్‌రావు విమర్శలు
- రేవంత్ సర్కార్ గురించి మూడు ముక్కల్లో చెప్పాలంటే...నిస్సారం, నిష్ఫలం, నిరర్థకం
- ముఖ్యమంత్రి, మంత్రులు బరితెగించి కుంభకోణాలకు పాల్పడుతున్నారు
- ఆరు గ్యారంటీలు అటకెక్కాయి.. ఆత్మహత్యలు పెరిగాయి
- కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు
- రెండేళ్ల కాంగ్రెస్ పాలన.. వైఫల్యాలపై బీఆర్ఎస్ చార్జిషీట్ విడుదల




## ఇండిగో సంక్షోభంపై ఇండియా కూటమి ఆగ్రహం

- 'విమాన' సంక్షోభంపై మంత్రి రామ్మోహన్‌ను నిలదీసిన ఎంపీలు
- ఇండిగో సమస్యపై రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీల ప్రశ్నల వర్షం
- కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు జవాబులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసన



## దూసుకొస్తున్న బుల్లెట్ ట్రైన్!

- 2026 నాటికి అహ్మదాబాద్-ముంబై ట్రాక్ పనులు పూర్తి
- 2027లో ట్రయల్ రన్
- బుల్లెట్ ట్రైన్ కోసం జపాన్ సాంకేతికతతో వయాడక్ట్ ట్రాక్

# కుటుంబాలు కూలిపోకుండా యువత ఒక్కసారి ఆలోచించాలి

నేటి నిర్ణయాలు రేపటి వంశాన్ని నిలబెట్టే పునాదులు

**జగిత్యాల, డిసెంబర్08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** మన భారతీయ కుటుంబాల్లో వెలుగులు మెరవాలి, ఇళ్లు నవ్వులతో నిండాలి, తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఆశ్రయం పొందాలి అన్నది ప్రతి భారతీయ ఇంటి కోరిక. కానీ ఈరోజు మన ఇళ్లలో దీపాలు వెలగుతున్న ఆ ఇళ్లలో పిల్లల నవ్వులు, చిన్నపాదాల పరుగులు వినిపించడం తగ్గిపోతుంది. మన జీవితం వేగంగా పరిగెడుతోంది కానీ కుటుంబాల సంఖ్య తగ్గుతోంది. సమయం మారిపోయినా మన ఇళ్ల ఖాళీ అవుతున్నాయి అనే నిజం మాత్రం యదార్ధంగా నిలిచిపోయింది. ఇది భయపెట్టే హెచ్చరిక కాదు ప్రేమతో చెప్పే హృదయ పిలుపు యువత ఒకసారి ఆలోచించాల్సిన అత్యవసరం.ఒకప్పుడు 20ం25 ఏళ్లలో పెళ్లి చేసుకోవడం సహజం. ఇళ్లు ఉత్సాహంతో, నవ్వులతో, తరం తరం బలం చూపే సంస్కృతితో నిండేవి. కానీ ఇప్పుడు "ముందు సెటిల్ అవుదాం", "జీవితం పూర్తిగా స్టేబుల్ అయిన తర్వాత పెళ్లి" అన్న ఆలోచనలు పెరుగుతున్నాయి. ఈ ఆలోచనల ఫలితం ఒంటరితనం, అనిశ్చితి, సంబంధాల రద్దు, భావోద్వేగ ఖాళీ. జీవితంలో పెళ్లి ఎక్కువ ఆలస్యం చేస్తే అవకాశాలు తగ్గిపోతాయి, మంచి సంబంధాలు దూరమవుతాయి, మనసు ఒంటరితనంలో చిక్కుకుపోతుంది. శాస్త్రీయంగా, శారీరకంగా, భావోద్వేగంగా 25 ఏళ్లలోపు పెళ్లి ఉత్తమం అని పరిశోధకులు చెబుతున్నారు. పిల్లలు ఖర్చు కాదు కుటుంబాన్ని నిలబెట్టే జీవ బలం. ఒక పిల్లవాడు ఆశను తెస్తే ఇద్దరు పిల్లలు ఆనందం తెస్తారు ముగ్గురు పిల్లలు కుటుంబానికి బలమైన పునాదిగా నిలుస్తారు. పెద్దలకు ఆశ్రయం, ఇంటికి జీవం, వంశానికి రక్షణ పిల్లల ద్వారా లభిస్తుంది. అందుకే పాత తరాలు కుటుంబ బలం కోల్పోకుండా నిలిచేవి. ఈరోజు మాత్రం యువతలో భయం పెరిగింది "పిల్లలు ఖర్చు భారం బాధ్యత ఎక్కువ". కానీ అసలు నిజం పిల్లలు మన భవిష్యత్తుపై పెట్టే అమూల్యమైన పెట్టుబడి. తల్లిదండ్రులు కూడా అనుకోకుండా కొన్ని పెద్ద అంచనాలు పెడతారు పెద్ద ఇల్లు కావాలి, పెద్ద ప్యాకేజ్ కావాలి, స్టేటస్‌కు సరిపోవాలి, కోట్లలో పెరుగుతుంది, మంచి సంబంధాలు దూరమవుతాయి, చివరికి పశ్చాత్తాపం తప్ప మరొకటి మిగలదు. పెళ్లిని నిర్మించే దాంట్లో డబ్బు ముఖ్యమేమైనా సంబంధం నిలబెట్టేది మనసే. ప్రవర్తన, మంచితనం, గౌరవం, అర్థం చేసుకోవడం ఉండాలి. ఇల్లు, కారు, డబ్బు కొన్ని సంవత్సరాల తాలూకు విషయాలు కానీ మనసు మాత్రమే జీవితాంతం నిలుస్తుంది. అమ్మలకు ప్రత్యేకంగా చెప్పుకోవాలి మీ మాటింట్లో దేవుని మాటలా వినబడుతుంది. దయచేసి పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా, పెళ్లి సర్దుకుపోవడం నేర్పించి, గౌరవంతో జీవించడం నేర్పించండి. కోపం తగ్గించి ప్రేమ మాటలు పెంచండి ఎందుకంటే అమ్మ మారితే ఇల్లు మారుతుంది. యువతకు స్పష్టమైన పిలుపు "సెటిల్ అయ్యాక పెళ్లి కాదు ఇద్దరూ కలిసి సెటిల్ అవ్వాలి." నిజంగా ప్రేమించే వ్యక్తి చేతులు పట్టుకుని నడిస్తే జీవితం అందంగా మారుతుంది. కష్టాలు చిన్నవైపోతాయి. ఇల్లు సంతోషంతో నిండిపోతుంది. సంబంధం నిలబెట్టాలంటే ఓపిక, సర్దుకుపోవడం, గౌరవం, పరస్పర అర్థం చేసుకోవడం తప్పనిసరి. ఇవి ఉన్న ఇల్లు ఎన్నడూ కూలదు. పెద్దలు ఒంటరితనంలో మిగిలిపోరు. పిల్లలు జీవం తెస్తారు. వంశం నిలుస్తుంది. మన సంస్కృతి నిలుస్తుంది.ఇది ఎవరినీ తప్పుపట్టడం కాదు మన కుటుంబాలు మళ్లీ బలపడాలని చేసే ప్రేమ పూర్వక పిలుపు.ఈ క్రింది 3 నియమాలు ఖచ్చితంగా



పాటించాలి .25 ఏళ్లలోపు పెళ్లి, కనీసం ముగ్గురు పిల్లలు, ప్రేమ, అర్థం చేసుకోవడం, ఓపికతో సంబంధం నిలబెట్టడం ఈ మూడు కలిస్తే మన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి. మన వంశం నిలుస్తుంది. మన సంస్కృతి శాశ్వతం అవుతుంది. యువత ఒక్కసారి ఆలోచించాలి జీవితం కోసం వెయిట్ చేయవద్దు జీవితాన్ని కలిసి నిర్మించండి. మీ సామాజిక బాధ్యత కోసం ఈ సందేశాన్ని మనసులో దాచుకోండి, తదుపరి తరాలకు చేరవేయండి అని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్ తెలిపారు

## నేడు శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము లో విద్యార్థులకు మెమరీ పవర్ ఔషధ పంపిణీ



**జగిత్యాలటౌన్, డిసెంబర్ 8, అక్షర రేఖ రిపోర్టర్ కపిల్** జగిత్యాల పట్టంములోని శ్రీ సూర్య దనవంతరి దేవాలయం నందు తేది 2025 డిసెంబర్09 మంగళ వారం రోజున పుష్యమి నక్షత్రం పురస్కరించుకుని ఉదయం 9.00 నుండి 12 గంటల వరకు విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెంపొందించే మెమరీ పవర్ ను పెంపొందించే ఔషధంను ఉచితంగా వితరణ చేయడం జరుగుతుంది అని శ్రీ సూర్య దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు అలాగే ఈ పుష్యమి నక్షత్రం సందర్భంగా ఉదయం 10 గంటలకు గోమాత పూజ నిర్వహించ బడును అని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు అని దేవాలయ అభివృద్ధి కమిటీ తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వీరాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల, డిసెంబర్08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసిన వీరా పూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దిండిగాల గంగవ్వ రామస్వామి,ఉప సర్పంచ్ నర్సా రెడ్డి వార్డు సభ్యులు. ఈ సందర్భంగా నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి,అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, ఇంతియాజ్, చెట్పల్లి సుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జంబోరిలో జ్యోతి స్కూల్ విద్యార్థుల స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతిభ



**జగిత్యాల, డిసెంబర్08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గత నెల నవంబర్ 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో లో నిర్వహించిన 19 వ జాతీయ జంబోరి లో పాల్గొన్నరని పాఠశాల డైరెక్టర్, జగిత్యాల జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు తెలిపారు. జాతీయ స్థాయి జంబోరి కార్యక్రమంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ లోని లక్నో లో " వికాసిత్ యువ – వికాసిత్ భారత్" అనే నినాదం తో నిర్వహించిన జంబోరి క్యాంప్ కి జగిత్యాల జిల్లా నుండి 16 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ వెళ్లగా జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ నుండి 6 స్కౌట్స్ అండ్ 2 గైడ్స్ పాల్గొన్నారు అని తెలిపారు. స్కౌట్స్ విభాగం నుండి గౌతం కృష్ణ , వరుణ్ తేజ, బద్రీనాట్, వివేక్ , విశ్వతేజ, వశిష్ఠ సాయి, గైడ్స్ విభాగం నుండి కౌషికి, శ్రీనిధి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బిపి ఎక్సర్సైజ్, క్యాంప్ క్రాఫ్ట్, నాటింగ్స్, రంగవల్లి, శారీరిక సామర్థ్యం మొదలగు పోటీలలో పాల్గొన్నారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను చక్కగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ కొలగని మధు సుధన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, స్కౌట్ మాస్టర్ వేంకటేశ్వర్లు, వినోద్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కుటుంభం వారిచే అన్న ప్రసాద వితరణ




**జగిత్యాల టౌన్, డిసెంబర్08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలో వైశ్య ఆధ్యాత్మిక కుటుంభం వారిచే సోమవారం రోజున వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జన్మ నక్షత్రమైన పునర్వస రోజున ఆధ్యాత్మిక కుటుంబం ద్వారా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ పునర్వసు నక్షత్ర అన్న ప్రసాద దాత గా యాంసాని సంతోష్ అనుష దంపతులు సహాయ సహకారాలు అందించారు అని కమిటి సభ్యులు తెలిపారు వీరికి వీరి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని కమిటీ సభ్యులు వేడుకున్నారు ఈ కార్యక్రమంలో బోనగిరి వాసు, ఎలిమిల్లి సాగర్, కమటాల శ్రీనివాస్, జిల్లా గంగాధర్, గుండ నాగరాజు , అనంతుల మహేష్ , వుత్తూరి గంగాధర్ ,పోకల పరమేష్, కట్కూరి చంద్రమౌళి గారు, గుండ నరేష్, కట్కూరి సంతోష్, బొల్లం పాపన్న,సూర శ్రీనివాస్ , జిల్లా ప్రకాష్ , యాంసాని శ్రీనివాస్, నాగమల్ల శ్రీనివాస్, కోటగిరి సంజయ్ గాంధీ, మోటూరి సంపత్ , ముక్క సత్యనారాయణ, కోటగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మూడవ రోజు మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం





**జగిత్యాల, డిసెంబర్08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలో ని కరింనగర్ రోడ్డు ధరూర్ శివారులో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో గత మూడు రోజులుగా అత్యంత వైభవవో పేతంగా సాగుతున్న మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం, మూడవ రోజు సోమవారం రోజు కళ్యాణమండపంలో భక్తులతో కిక్కిరిసిపోయింది ఈ మహాభారత ప్రవచనాన్ని శృంగేరి శారదాపీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి,సనాతన ధర్మ సవ్యసాచి, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి విపిలికరించి చెప్పుతుండగా భాగవత ప్రవచన జ్ఞాన యజ్ఞం ఎంతో అద్భుతంగా జరుగుతుంది. శాస్త్రి వారు మహాభారతం ను వివరిస్తూ మహాభారతం అంటే మన నిత్యజీవితమే అని అనేక రకాల ఉదాహరణలతో ప్రవచన యజ్ఞం సాగిస్తున్నారు. ధర్మం తప్పి ఎవరికి కీడు చేయవద్దని మనసులో కూడా ఎవరికి కీడు తలపెట్టవద్దని, మహాభారత కథ కూడా ఇదే చెప్తుందని, అన్నారు. వ్యసనం జీవితాలను నాశనం చేస్తుందని, మహాభారతంలో పాత్రలు రుజువు చేస్తున్నాయని, అన్నారు.సోమవారం రోజున పాండవ జననం,కౌరవ జననం, ఘట్టాలను శాస్త్రి శ్రోతలకు కళ్ళకు కట్టినట్టు వినిపించారు. ప్రవచనాలు జరుగుతున్నంత సేపు శ్రోతలు మంత్రముగ్ధులై వింటున్నారు. ప్రతి నిత్యం 1000 మంది కి పై గా వచ్చి మహాభారతం ను వింటున్నారు మహాభారత ప్రవచనం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ అన్న ప్రసాద సేవ కార్యక్రమంలో జగిత్యాల సత్య సాయి సేవ సమితి సభ్యులు ప్రతిరోజు అన్న ప్రసాదములో సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, శీల శ్రీనివాస్, మార కైలాసం, కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ము సి పట్ల దేవేందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,50 మంది పోలీసు సిబ్బందితో విస్తృతంగా ఫ్లాగ్ మార్చ్



**జగిత్యాల రూరల్, డిసెంబర్08, అక్షర రేఖ రిపోర్టర్ కపిల్** జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛ వాతవరణంలో సాగేందుకోసం ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనలు మేరకు డిఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో, సిఐ సుధాకర్ జగిత్యాల రూరల్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్సై మరియు 50 మంది సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ ప్లాగ్ మార్చ్ జాబితాపూర్ మరియు లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రధాన జాబితా, పోలింగ్ కేంద్రాలు మరియు కీలక విభాగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ "గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగడానికి అన్ని బందోబస్తు విధులు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాము అని అన్నారు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అందరూ స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని, ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయిల్ 100 కి ఫోన్ చేయాలనితెలిపినారు అలాగే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా

గ్రామం యొక్క అభివృద్ధి కొరకు నేను
ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా ఉంటా
తాటిపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొలిశెట్టి గంగారెడ్డి

**జగిత్యాల , డిసెంబర్ 08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామ సర్పంచ్ గా పోటీచేస్తున్న అభ్యర్థి బొలిశెట్టి గంగారెడ్డి మాట్లాడుతూ అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా గ్రామాభివృద్ధి తన ఏకైక లక్ష్యం అని తాటిపెల్లి సర్పంచ్ అభ్యర్థి గంగారెడ్డి స్పష్టం చేశారు గ్రామంలో ఉన్న పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రతి కుటుంభం అభ్యున్నతి దిశగా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నాను అని అన్నారు నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కి అంకిత భావంతో పని చేస్తాను అని అన్నారు ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులొ వుంటూ గ్రామ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టుతాను అని తెలిపారు గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి రూపు రేఖలు మారుస్తాను అని అన్నారు స్థానికంగా వుంటూ గ్రామంలో అన్ని విధాలుగా తెలిసిన వ్యక్తిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తాను అని తెలిపారు మీ ఆశీర్వాదమే



నా బలం మీ నమ్మకం కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు గ్రామం యొక్క అభివృద్ధి కొరకు నేను ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా ఉంటాను అని తెలిపారు మీరు నిర్ణయాత్మకము గా ఆలోచించి మీ యొక్క ఓటును నాకు కేటాయించిన కత్తెర గుర్తుమీద వేసి సర్పంచ్ గా నన్ను గెలిపించాలని కోరారు

## అఖిల భారత మానవ హక్కుల పరిషత్ అధ్యక్షులు గా గాజుల శ్రీనివాస్ నియమాకం




**జగిత్యాల ,డిసెంబర్08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా జగిత్యాల కు చెందిన గాజుల శ్రీనివాస్ ని నియామకం జరిగింది అని ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు వీరి నియామకం పట్ల వారి మిత్ర బృందం సంతోషం వ్యక్తపరిచారు

## సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షించి ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8** సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖమాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలతో శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామపంచాయతి ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా వెళ్లి సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీ బానోత్ పాప నాయక్ కత్తేర గుర్తు కు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం లో పాల్గొని కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ . ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం రూరల్ మండల నాయకుల మారుతి. ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొని వారి విజయాన్ని కాంక్షించారు.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే గారిని

శాలువతో సత్కరించిన యువ నాయకులు



**అక్షర రేఖ ప్రతినిధి యాచారం** డిసెంబర్ 8 2025 బ్రాండ్ పట్నం నియోజవర్గం శాసన సభ్యులుగా ఎన్నికై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వక కలిసి శాలువతో సత్కరించిన యువ నాయకులు కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలకు అందిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు మల్రెడ్డి రంగారెడ్డి. కప్పరి చందు. మరియు సీనియర్ నాయకులు బాలరాజ్ జగదీశ్వర్ యాదవ్. తాళ్ల మహేష్ గౌడ్. మరియు ముత్యాల రాజశేఖర గాలరు పాల్గొన్నారు

# త్యాగాల కొండ పోరాటాల జెండా ఎత్తుకుండే ఎరుపెక్కిన ఎర్రని సూర్యుడు మ మా కన్నీటి జోహోర్లు కామ్రేడ్ బ్రహ్మయ్య

**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం డిసెంబర్** 8 2025 రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో గౌండ్లగూడ గ్రామంలో పుట్టి ప్రజా పోరాటాలకు ఆకర్షితులై అంచలంచలుగా ఎదిగి ఎగిరే ఎర్ర జెండాకు వేగుచుక్కలా నిలిచాడు ఆపద వచ్చిన అండగా నిలిచాడు అందరివాడు కామ్రేడ్ బ్రహ్మయ్య కార్మిక కర్షక కూలి మహిళ విద్యార్థి యువజన దళిత గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరు చేస్తూ పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాడు కామ్రేడ్ బ్రహ్మయ్య ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ కార్మికుల కంటి రెప్పలా కదలాడు కష్టజీవులకు తోడుగా రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో ప్రతి పల్లెని అడిగిన బ్రహ్మయ్యను చెబుతుంది పాషా నరహరి స్పూర్తితో అనేక పోరాటాల్లో ముందు భాగంలో నిలబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై సూటిగా ఘాటుగా ప్రశ్నించే తత్వం నేర్చుకున్నాడు ప్రజలను ఒప్పించాడు కార్మికులను రప్పించాడు ఉద్యమాలు ఎన్నో రగిలించాడు ధర్నాలు రాస్తారోకల్లో రగిలించాడు ఉద్యమాన్ని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎర్రజెండా ముందుకే పోతుంది కానీ ఎనకడుగు వేయదని చాటిచెప్పిన గొప్ప భేదావి రచయిత కామ్రేడ్ బ్రహ్మయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చరిత్ర కళ్ళ కట్టినట్టుగా రాశాడు ప్రపంచానికి పరిచయమయ్యాడు కష్టాలు కన్నీళ్లు కడుపులో దాచుకుని గుణం ఉన్నవాడు కామ్రేడ్ బ్రహ్మయ్య ఈ మోసకారి ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తుంటే ప్రజల పక్షన నిలబడి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాల పైన వందల పాటలు రాశాడు ప్రజల్లో చైతన్యం నింపాడు కార్మికులకు గుండె ధైర్యమించాడు ఇబ్రహీంపట్నం చుట్టుపక్కల ప్రతి ఒక్కరి గుండెల్లో గూడు కట్టుకున్నాడు ఎర్ర జెండా బిడ్డగా ఎదిగాడు




పోరాటాల కొండగా నిలిచాడు అందరి మనసును దోచుకున్నాడు మన అందరిని కన్నీటిలో ముంచాడు. జోహార్ కామ్రేడ్ బ్రహ్మయ్య రెడ్ సెల్యూట్

## సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షించి ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8** సోమవారం కూసుమంచి మండలం కూసుమంచి గ్రామపంచాయతి ఎన్నికలలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి కొండా కృష్ణవేణి ఉంగరం గుర్తు కు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి ప్రచారం లో పాల్గొని కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ . ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం కాంగ్రెస్ నాయకులు,కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గొనె భుజంగ రెడ్డి, వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని వారి విజయ్యాన్ని కాంక్షించారు.

## వికారాబాద్ జిల్లా ప్రతినిధి వై. నర్సిములు



**బషీరాబాద్ అక్షర రేఖ న్యూస్/ డిసెంబర్ 8:** బషీరాబాద్ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి అనూస్ ప్రసాద్ తదితరులు బషీరాబాద్ గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో మెజారిటీతో గెలుస్తానని ఆయన భీమా వ్యక్తం చేశారు.

## మాచారెడ్డి పంచాయతీ ఎన్నికల్లో



**కామారెడ్డి అక్షర రేఖ డిసెంబర్ 8** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో పంచాయతీ చిన్నదైనా పోటీ మాత్రం తీవ్రంగానే ఉంది 500 73 నోట్లోనే జేపీలో సర్పంచ్ పదవి కోసం 12 మంది పోటీ పడుతుండటం బోనాలు పరిపాలన సాలభం కోసం గత ప్రభుత్వం పంచాయతీలో ప్రయోజనం చేపట్టిన విషయం తెలిసింది ఈ క్రమంలో చిన్న చిన్న తండాలు కూర పంచాయతీలుగా మారాయి మాచారెడ్డి మండలంలో కాకులు కొట్టా తండా చెరువు కొమ్ముతాండ బ్రాహ్మణపల్లి తండా కలిపి కాకులు కొట్టి చండా కేంద్రానికి పంచాయతీ ఏర్పాటు చేశారు ప్రస్తుతం ఇక్కడ ఓటర్లు 573 మంది అందులో 268 మంది పురుషులు 305 సర్పంచ్ ఎస్టీ మహిళల మూడు మండలాల నుంచి 12 మంది పోటీ పడు తుంది గోకుల వనిత అజ్మీర్ మంజుల వన్ శోభ అందుకే జ్యోతియా రజిత గుహలోత్సవం తులసి అదృష్టమే పరీక్షించుకున్నాడు మండలంలో గుజనానికి తండా చౌరస్తా గ్రామ పంచాయతీ బార్లు వార్డు సభ్యులు బాలభారతలు జపాన్ అనురాధ నారాయణ పోటీ చేసి పోటీ చేస్తున్నారు అయితే వేరు వేరు వాటి నుంచి బా రిలో భార్య నుంచి భర్త ఎనిమిదవ రోజు అదృష్టానికి పరీక్షించుకుంటాను అయితే ఇద్దరికీ గ్యాస్ స్టవ్ కొడితే రాదా గానాలు గమన గమనారము

## తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 08(అక్షర రేఖా న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే "తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం" సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్ అండ్ బి ఈ ఈ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలి

: జిల్లా సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ .



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 08(అక్షర రేఖా న్యూస్):** సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ హాలు నందు ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరు లు పోలింగ్ రోజున చేపట్టే విధివిధానాల శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లా లో...గ్రామా పంచయతిలకు గాను 82 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరుగుతుందని ,ఎన్నికల నిర్వహణ మొత్తానికి కండ్లు, చెవులు మైక్రోఅబ్జర్వర్లె నని , ఎన్నికల నియమావళి ని అనుసరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకమని అన్నారు. తప్పక చెక్ లిస్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని , వెబ్ చేస్తున్నారా లేదా వారు చేసే ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ నిర్వహణ పరిశీలన చేయాలని సూచించారు. ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా బ్యాలట్ బాక్సు ఖాళీ గా ఉన్నాయా లేదా చెక్ చేయాలనీ, సీలింగ్ చేస్తున్నారా, లేదా చెక్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల లు పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు రిపోర్ట్ లు సబ్మిట్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ప్రశాంతంగా నిబద్ధతతో పనిచేయాలని పరిశీలనకు ప్రాధాన్యత ఉండాలని , విధుల పట్ల ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విదులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లు కు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పంచాయతీ అధికారి యాదయ్య , జెడ్పి సీఈఓ యాదయ్య, ఎల్ డి యం,మైక్రో అబ్జర్వర్స్ తదితరులు పాల్గొన్నారు.


## పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ .



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 08(అక్షర రేఖా న్యూస్)బీ** టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు ఎన్నికల విధులు నిర్వహించేవారు,సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే వారిని ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 08(అక్షర రేఖా న్యూస్): జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారికి నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ గారు ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య లను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించార. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని, ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ గారు తెలిపారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ –08** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోడౌన్ లోపలి గోడలపై క్రాక్ లను చూసి, వర్షపు నీటికి చెమ్మ రాకుండా, తడి లేకుండా ఉండే విధంగా చూడాలని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని తెలిపారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏ ఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కోడిరెక్కఉమాశంకర్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## బలిదానాలు వద్దు రాజ్యాధికారమే ముద్దు

బీసీ సంఘం నాయకులు కుంచె సాయి కిరణ్ గౌడ్



42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానయత్నం బీసీ, బహుజన సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో . ఈ సంఘటనపై బీసీ సంఘం సీనియర్ బీసీ సంఘం నాయకులు కుంచె సాయి కిరణ్ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. హక్కుల కోసం పోరాటం చేస్తున్న బీసీ యువకులు ఇలాంటి మార్గాన్ని ఎంచుకోవడం అత్యంత బాధాకరం. అని అన్నారు తెలంగాణ సాధన కోసం 1,200 మందికి పైగా బహుజన వర్గాల పిల్లలు ప్రాణాలు అర్పించారు. మళ్లీ అలాంటి బలిదానాలు మనకు అవసరం లేదు అని అన్నారు పోరాటమే మనకు సరైన మార్గమని ఆయన అన్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. అది మన ఓటు, మన ఆత్మగౌరవం, మన రాజకీయ సంకల్పం ద్వారా సిద్ధించుకోవాలని అన్నారు బలిదానాలు వద్దు రాజ్యాధికారం దిశగా పోరాడాలని ఈ సందర్భంగా అన్నారు

## తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ స్టాల్ ను సందర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8** రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీ లో తెలంగాణ లో అపార అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేసి, పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ స్టాల్ ను వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి సందర్శించారు..ఈ కార్యక్రమంలో యండి కోర్రా లక్ష్మి పాల్గొన్నారు..

## మాల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి బట్టు శ్రీనివాస్ గెలిచేది ఖాయం




**అక్షర రేఖ ప్రతినిధి యాచారం డిసెంబర్ 8 2025** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో మాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బట్టు శ్రీనివాస్ మాల్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగిరే కాయమని కొనియాడారు నిత్యం ప్రజలలో ఉంటూ సమస్యలను తెలుసుకొని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి బట్టు శ్రీనివాస్ గ్రామంలో పేదలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలిచే చక్కని గుణం ఉన్న నాయకుడు బట్టు శ్రీనివాస్ ఆడపడుచుల పెళ్లిలు తన వంతు సహాయాలు చేసే చక్కని గుణం ఉన్న నాయకుడు గణేష్ పండుగ ఎప్పుడు గానీ పేదవాళ్ల పెళ్లిళ్లకు అనేక రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ దమ్ము ధైర్యం ఉన్నవాడు ప్రజల వెంట తోడుగా నడిచేవాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందని చెప్పారు సంక్షేమ పథకాలను పేదలకు మా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఈ రెండేళ్ల కాలంలో అనేక రకాలుగా ఇల్లు లేని వాళ్లకు ఇల్లు ఇవ్వడం గానీ బస్సు సౌకర్యం ఉచితంగా కలిపించడం గాని మహిళలకు చీరలు పంపిణీ చేయడం సన్న బియ్యం అందించడం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజల అందిస్తున్నటువంటి ప్రభుత్వం అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కొనియాడారు గ్రామంలో యువకుల్లో విద్యార్థుల్లో మహిళల్లో రైతు కూలీ అన్ని వర్గాలలో అనేక సాయ సాకారం లేనిచినటువంటి మంచి మనసున్న మహారాజు శ్రీనివాస్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు అధిక ఓట్లు వేసి గెలిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

# సి. ఈ. ఐ.ఆర్ పోర్టల్ ద్వారా రూ.15 లక్షల విలువ గల 110 మొబైల్ ఫోన్ల రికవరీ బాధితులకు అందజేత

:జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 08(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో మొబైల్ ఫోన్ కీలకపాత్ర పోషిస్తోందని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, సోషల్ మీడియా అకౌంట్లు, ఫోటోలు, కాంటాక్ట్స్ వంటి ముఖ్యమైన డేటా ఉంటుందని గుర్తుచేశారు. ఫోన్ పోయినప్పుడు లేదా చోరీకి గురైనప్పుడు ప్రజలు ఆందోళన చెందకుండా సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి, సి. ఈ. ఐ.ఆర్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల జిల్లాలో పోగొట్టుకున్న రూ.15,34,000 విలువగల 110 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 1,734 మొబైల్ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకొని బాధితులకు అందించామని ఎస్పీ గారు తెలిపారు.తమ కోల్పోయిన ఫోన్లు తిరిగి రావడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు. సి. ఈ. ఐ.ఆర్ పోర్టల్ సాయంతో పోయిన ఫోన్లను గుర్తించడం చాలా సులభమని, ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో సి. ఈ. ఐ.ఆర్ కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఫోన్ పోయిన సందర్భంలో నిర్లక్ష్యం చేస్తే వ్యక్తిగత సమాచారం దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.దొంగిలించిన ఫోన్లు నేరాలకు ఉపయోగించే అవకాశం ఉన్నందున సి. ఈ. ఐ.ఆర్ లో నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. సెకండ్‌హ్యాండ్ ఫోన్లు కొనే ముందు అవి చోరీకి గురైయినవో కాదో తప్పనిసరిగా చెక్ చేయాలని సూచించారు.ఎవరికైనా మొబైల్ ఫోన్ దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. వీక్ పాస్‌వర్డ్‌ల వలన ఫోన్లు సులభంగా అన్‌లాక్ అయ్యి బ్యాంకింగ్ యాప్‌లు, వాట్సాప్ వంటి యాప్‌లలోని డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు.మొబైల్ పోయిన వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేసి యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేయించుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో మొబైల్స్ రికవరీలో సాంకేతిక నైపుణ్యం ప్రదర్శించిన ఐటీ కోర్ టీమ్ కానిస్టేబుల్స్ విజయ్, వెంకట్ గౌడ్, మహేందర్ గౌడ్, అలాగే వివిధ పోలీస్ స్టేషన్లలో సి. ఈ. ఐ.ఆర్ పోర్టల్ ద్వారా విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంస పత్రాలను అందజేసి, రివర్డ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ మహేందర్ గారు, డి.సి.ఆర్. బి ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి గారు, ఐటీ కోర్ సిబ్బంది, సి. ఈ. ఐ.ఆర్ పోర్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోటీ చేసి అభ్యర్థులు ప్రకటనల కోసం ఎం సి ఎం సి పర్మిషన్ తీసుకోవాలి

:ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 08(అక్షర రేఖా న్యూస్):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రకటనలు ,అడ్వర్టైజ్మెంట్లు, సోషల్ మీడియా పోస్టులు, పాంప్లెట్లు, ఫ్లెక్సీలు బ్యానర్ల కోసం ఎం సి ఎం సి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ చంబర్ లో ఎం సి ఎం సి సభ్యులు డిపిఆర్ఓ రామచంద్రరాజు, ఎన్ఐసి సందీప్, ఇండిపెండెంట్ జర్నలిస్టు మురళీధర్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థులన్నీ పర్మిషన్ల కోసం ఎం సి ఎం సి కమిటీ సిద్ధంగా ఉండాలని, ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్ లు పేడ్ న్యూస్ లను ఎప్పటికప్పుడు పరిశీలించలన్నారు. అభ్యర్థులు పలు అనుమతుల కోసం కింది నెంబర్లు సంప్రదించాలన్నారు. డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు 9949922291 ,ఎన్ఐసి మేనేజర్ సందీప్ కుమార్...7337340816 ఇండిపెండెంట్ జర్నలిస్టు మురళీధర్ 7382364453 .పై నంబర్లు సంప్రదించి పలు ప్రకటన అనుమతులు పొందాలని తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు.....

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్- 08** పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ, విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి, విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు డిసెంబర్ 10న, అలాగే రెండవ దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 13న, మూడో దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 16న లోకల్ హాలిడే, ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## నా లక్ష్యం అధికారం కాదు అభివృద్ధి నాకు కావాలి సింది కుర్చీ కాదు మార్పు దాని కోసం నేను అభ్యర్థించేది మీ ఓటు






**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం గ్రామం సర్పంచ్ ఎన్నికల లో ప్రియమైన గ్రామ ప్రజలారా, మన గ్రామం ఎంత సామర్థ్యం ఉన్నా ఎంత మంచి మనుషులు ఉన్నా ఎంత కష్టపడే యువత ఉన్నా ఇన్ని రోజులు అభివృద్ధి పేరుతో ఇచ్చింది మాటలు మాత్రమే! మారినది మాత్రం ఏమీ లేదు. ఇక చాలు ఇక ఆగేది లేదు! లిలి"నేను ధైర్యంగా మార్పు కోసం వస్తున్నాను మీరు సిద్ధమా మారడానికి?" మన తరం తప్పు చేస్తే ుమన పిల్లల భవిష్యత్తు తప్పిపోతుంది.మన తరం లేస్తే ుమన గ్రామం ఎదుగుతుంది. భవిష్యత్తు కోసం పనిచేసే కాలం వచ్చింది."లిలి ఎంవి పాలెం గ్రామ సర్పంచ్ గా సిపిఎం పార్టీ అభ్యర్థిగా నా యొక్క బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించగలరని మనవి. మీజి వేగినాటి విజయ్ కుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి.

## రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకుపోయి మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి నా ఈ ప్రయాణం.




**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హెూబిల్ రెడ్డి డిసెంబర్ 8** మంచి నాయకత్వం కోసం అలోచించండి...మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను సర్పంచ్ గా గెలిపించండి.... బ్యాటు(??) గుర్తుకే మన ఓటు సీరియల్ నెంబర్-3 మీ గడ్డం నరసింహారెడ్డి (సర్పంచ్ అభ్యర్థి) నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తున్న మీలో ఒకడిగా వస్తున్న మీ కుటుంబ సభ్యుడిగా చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా... కాబట్టి ఒక్క అవకాశం ఇవ్వండి-మన గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిద్దాం... మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను సర్పంచ్ గా గెలిపించండి.. బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్:-3 బ్యాటు(??)గుర్తుకే మన ఓటు పోలింగ్ తేదీ:-11-12-2025 ఉదయం 07:00గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మీ గడ్డం నరసింహారెడ్డి (సర్పంచ్ అభ్యర్థి)

# ఖమ్మం నియోజకవర్గం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8** ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండల పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం రఘునాథ పాలెం మండలంలోని పూటణి తండ, సూర్య తండ, భాద్య తండ, హరియ తండ,పరికలబోడు తండ, జింకల తండ, పువ్వాడ ఉదయ్ నగర్, లచ్చిరం తండ, దొనబండ, ఈర్లపూడి, మంచుకొండ గ్రామాలను సందర్శిస్తూ, గ్రామస్థులతో మాట్లాడినారు. ఈ పర్యటనలో ఆయన అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల యుగేంధర్ మాట్లాడుతూ.. రఘునాథ పాలెం మండలంలో నీటి కొరతను అధిగమించేందుకు మంచుకొండలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో రఘునాథ్ పాలెం మండలాన్ని శాశ్వత నీటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దూరదృష్టి తో నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ, రైతు బరోసా, రైతు బీమా, కల్యాణలక్ష్మి, శాదీముబారక్ ఆహార భద్రత కార్డులు/రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణి వంటి



పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. అభ్యర్థులు ప్రజల మద్దతు పొందడానికి ఈ పథకాలను ఇంటింటికీ చేర్చి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలంటూ సూచించారు. ప్రజలు తమ ఓటుతో అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని, సత్యనిష్ఠతో పనిచేసే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తుమ్మల కుటుంబం ఖమ్మం ప్రజల అభివృద్ధి కోసం మూడు తరాలుగా అంకితభావంతో సేవలందిస్తోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ సేవా యజ్ఞం మరింత బలంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకుడు ముస్తాఫా పార్టీ నాయకులు, యువజన విభాగం మహిళా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వికారాబాద్ జిల్లా ప్రతినిధి వై. నర్సిములు



**బషీరాబాద్ అక్షర రేఖ న్యూస్/ డిసెంబర్ 8:** బషీరాబాద్ గ్రామపంచాయతీ పంచాయతీలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎస్ వెంకటేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 11న జరిగే ఎన్నికల్లో బ్యాడ్ గుర్తుకే ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. బషీరాబాద్ గ్రామ ఓ అంత నాకుఉన్నదని గతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి విధులు నిర్వహించాలని రానున్న ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందుతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. పొందుతే బషీరాబాద్ అభివృద్ధి చేస్తానని ఆదరణ చూస్తుంటే గెలుస్తానాన్ని ధీమా వ్యక్తం చేశారు.

## సమాజం గురించి ఆలోచించేవారు



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 8** మరచిపోవాలని ప్రముఖ వైద్యుడు జయచంద్ర పేర్కొన్నారు కామారెడ్డికి చెందిన దూరంగా అయితే జర్నలిస్ట్ పేరిట నిద్ర రోస్కోడానికి అందించండి అదే ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం న్ని జయచంద్ మాట్లాడుతూ సమాసం గురించి సోమవారం పనిచేసేవారు తన ఆరోగ్యం నిర్లక్ష్యకు వచ్చింది వారిని ఆరోగ్యం బరువున్న పడి ఇబ్బందులు పడు తున్నారు కొంత సమయం కేటాయించానులు ధ్యానం మిత్రులందరికీ ప్రతినిధులు సభ్యుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎన్నికల కోడ్ ను అమలు చేయాలి

:సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 08(అక్షర రేఖా న్యూస్):** సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఏం సి సి, ఎంసీఎంసీ, టీమ్ అధికారులతో సమీక్షించారు. పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు భారతీ లక్పతి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అధికారులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించాలన్నారు. రికార్డులలో జాగ్రత్తగా రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి సి, ఎంసీఎంసీ టీమ్ అధికారులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గడ్డం నరసింహా రెడ్డి

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామపంచాయతీ అభ్యర్థి గడ్డం నరసింహారెడ్డి డోర్ డోర్ పర్యటన జోరందుకుంది





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి హెూబిల్ రెడ్డి అక్షర రేఖ , డిసెంబర్ 8:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీ పరిధిలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ముఖ్యంగా అభ్యర్థి గడ్డం నరసింహా రెడ్డి నిర్వహిస్తున్న డోర్ -డోర్ ప్రచారం గ్రామంలో చురుకుదనం సృష్టించింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచే గడ్డం నరసింహా రెడ్డి ఆమె అనుచరులతో కలిసి గ్రామంలోని ప్రతి వాడ వీధిని సందర్శిస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు. లిగ్రామస్తులతో నేరుగా మాట్లాడుతున్న గడ్డం నరసింహా రెడ్డి ప్రచార కార్యక్రమంలో గడ్డం నరసింహా రెడ్డి ప్రజల సమస్యలను ఓపికగా విని పరిష్కారాలకు కట్టుబడి ఉన్నట్టు హామీ ఇస్తున్నారు. ప్రత్యేకంగా శుద్ధి చేసిన తాగునీరు, వీధి దీపాల మరమ్మతులు, కాల్వల శుభ్రత, వృద్ధులకు పింఛన్ల పంపిణీలో పారదర్శకత వంటి అంశాలను ప్రాధాన్య కార్యక్రమాలుగా తీసుకుంటానని ఆమె చెబుతున్నారు. మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధే నా లక్ష్యం. రాజకీయాల కోసం కాదు, ప్రజల సేవ కోసం నేనెందుకైనా సిద్ధంగా ఉన్నాను. చుక్కాపూర్ గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే మా బృందం ప్రయత్నం" అని పేర్కొన్నారు. అభ్యర్థికి మహిళల, యువత మద్దతు పెరుగుతోంది ప్రచారంలో విశేషంగా మహిళలు, ఆటో డ్రైవర్లు, షాపు దారులు, యువత గడ్డం నరసింహా రెడ్డి ఆపి తమ సమస్యలు చెబుతున్నారు. ఇటీవల గ్రామంలో జరుగుతున్న మౌలిక వసతుల సమస్యలు, పాత రహదారుల పరిస్థితి, డ్రైనేజ్ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువస్తున్నారు. యువతలో చాలామంది"ఈసారి గ్రామానికి సేవ చేసే నాయకుడు కావాలి" అని చెబుతూ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రతిపక్షాల వ్యూహాలకు ప్రతివ్యూహం గ్రామంలో బలమైన పట్టు కలిగిన ప్రత్యర్థి రాజకీయ పార్టీలు కూడా తమ ప్రచారాన్ని పెంచినా, గడ్డం నరసింహా రెడ్డి ప్రచారం వేగం, ఆమెతో జతకట్టిన గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, రైతు బృందాల మద్దతు ఆమెకు కలిసొస్తుందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. వృద్ధులు, పింఛన్ గ్రహీతలు, చిన్నచిన్న వ్యాపారులు గడ్డం నరసింహా రెడ్డి మంచి ఆదరణ ఇస్తున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. కుటుంబాల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోడం కొనసాగుతోంది ప్రచార బృందంతో కలిసి గడ్డం నరసింహా రెడ్డి ప్రతి ఇంటికీ చేరుతున్నారు. పంట నష్టం, రేషన్ సరఫరా సమస్యలు, విద్యుత్ అంతరాయాలు వంటి అంశాలను ప్రజలు ఆమె దృష్టికి తెస్తున్నారు. 'ఇవి పరిష్కరించగలిగేది సేవా దృక్పథం ఉన్న నాయకురాలే" అని గ్రామస్తులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల కూడా పోటీతత్వాన్ని పెంచుతున్నాయి. రాబోయే వారాల్లో ప్రచారం మరింత ఉత్కంఠభరితంగా మారే అవకాశం ఉంది. గ్రామ చౌరస్తాల్లో, రైతు బస్తీల్లో, మహిళా సంఘాల సమావేశాల్లో అభ్యర్థులు తమ వాగ్దానాలు చెబుతుండగా, చివరికి ఎవరి వైపు గ్రామస్తులు మొగ్గు చూపుతారన్నది ఆసక్తిగా మారింది. గడ్డం నరసింహారెడ్డి విశ్వాసంలి "గ్రామాభివృద్ధికి ప్రజలే బలం. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆశయాలకు, అభివృద్ధికి ఓటేస్తారని నమ్మకం ఉంది" అని గడ్డం నరసింహారెడ్డి ప్రచార ముగింపులో తెలిపారు.

# చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి
మండలం చుక్కాపూర్ గ్రామపంచాయతీ
బీజేపీ అభ్యర్థి చిన్న కిష్టయ్య గారి
రాజిరెడ్డిలి డోర్ టు డోర్ పర్యటన జోరందుకుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి హెూబిల్ రెడ్డి అక్షర రేఖ , డిసెంబర్ 8** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీ పరిధిలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ముఖ్యంగా అభ్యర్థి చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి డోర్%–టుడోర్ ప్రచారం గ్రామంలో చురుకుదనం సృష్టించింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచే చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి అనుచరులతో కలిసి గ్రామంలోని ప్రతి వాడ వీధిని సందర్శిస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడుతున్న చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డి ప్రచార కార్యక్రమంలో చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి సమస్యలను ఓపికగా విని పరిష్కారాలకు కట్టుబడి ఉన్నట్టు హామీ ఇస్తున్నారు. ప్రత్యేకంగా శుద్ధి చేసిన తాగునీరు, వీధి దీపాల మరమ్మతులు, కాల్వల శుభ్రత, వృద్ధులకు పింఛన్ల పంపిణీలో పారదర్శకత వంటి అంశాలను ప్రాధాన్య కార్యక్రమాలుగా తీసుకుంటానని ఆమె చెబుతున్నారు. మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధే నా లక్ష్యం. రాజకీయాల కోసం కాదు, ప్రజల సేవ కోసం నేనెందుకైనా సిద్ధంగా ఉన్నాను. చుక్కాపూర్ గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే మా బృందం ప్రయత్నం" అని పేర్కొన్నారు. అభ్యర్థికి మహిళల, యువత మద్దతు పెరుగుతోంది ప్రచారంలో విశేషంగా మహిళలు, ఆటో డ్రైవర్లు, షాపు దారులు, యువత చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి తమ సమస్యలు చెబుతున్నారు. ఇటీవల గ్రామంలో జరుగుతున్న మౌలిక వసతుల సమస్యలు, పాత రహదారుల పరిస్థితి, డ్రైనేజ్ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువస్తున్నారు. యువతలో చాలామంది "ఈసారి గ్రామానికి సేవ చేసే నాయకుడు కావాలి" అని చెబుతూ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రతిపక్షాల వ్యూహాలకు ప్రతివ్యూహం గ్రామంలో బలమైన పట్టు కలిగిన ప్రత్యర్థి రాజకీయ పార్టీలు కూడా తమ ప్రచారాన్ని పెంచినా, చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి ప్రచారం వేగం, ఆమెతో జతకట్టిన గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, రైతు బృందాల మద్దతు ఆమెకు కలిసొస్తుందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. వృద్ధులు, పింఛన్ గ్రహీతలు, చిన్నచిన్న వ్యాపారులు చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి ఆదరణ ఇస్తున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. కుటుంబాల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోడం కొనసాగుతోంది ప్రచార బృందంతో కలిసి చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి ప్రతి ఇంటికీ చేరుతున్నారు. పంట నష్టం, రేషన్ సరఫరా సమస్యలు, విద్యుత్ అంతరాయాలు వంటి అంశాలను ప్రజలు ఆమె దృష్టికి తెస్తున్నారు."ఇవి పరిష్కరించగలిగేది సేవా దృక్పథం ఉన్న నాయకురాలే" అని గ్రామస్తులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల హెూరు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో ప్రచారం ఊపు పెరిగినా, ఇతర పార్టీలు కూడా




పోటీతత్వాన్ని పెంచుతున్నాయి. రాబోయే వారాల్లో ప్రచారం మరింత ఉత్కంఠభరితంగా మారే అవకాశం ఉంది. గ్రామ చౌరస్తాల్లో, రైతు బస్తీల్లో, మహిళా సంఘాల సమావేశాల్లో అభ్యర్థులు తమ వాగ్దానాలు చెబుతుండగా, చివరికి ఎవరి వైపు గ్రామస్తులు మొగ్గు చూపుతారన్నది ఆసక్తిగా మారింది. చిన్న కిష్టయ్య గారి రాజిరెడ్డిలి "గ్రామాభివృద్ధికి ప్రజలే బలం. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆశయాలకు, అభివృద్ధికి ఓటేస్తారని నమ్మకం ఉంది" అని చిన్న కిష్టయ్యగారి రాజిరెడ్డి ప్రచార ముగింపులో తెలిపారు.

## సమాచారం





**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హెూబిల్ రెడ్డి డిసెంబర్ 8** మొదటి విడతలో భాగంగా ఈనెల 11న జరగబోయే సర్పంచ్ వార్డ్ సభ్యులు ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు నీళ్లు రాజంపేట మండల కేంద్రంలో రైతులు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు ఇంటిలో తెలిపారు కామారెడ్డి జిల్లాలో వేడుకలు పనిచేస్తున్న దేవుడు పద్యానికి రాజంపేట మండలం కి కేటాయించిన ఉద్యోగులు తప్పించి ఆధార్ కార్డు కోరారు హాజర కావాలని కోరారు. నేడు అభ్యర్థులకు అవగాహన సమావేశం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుతో పాటు ఎన్నికలు అంటే అవగాహన కల్పించేందుకు గోపాల్పేట రైతు వేదికలో అవగాహన విషయం నిర్వహించిన తెలిపారు సర్పంచ్ వార్డు స్థానాలు పోటీ చేస్తున్నటువంటి సమావేశానికి హాజరుకావాలని చెప్పే ఉదయం 11 గంటలకు విద్యార్థులు అందరూ విషయానికి హాజరుకావాలని పేర్కొన్నారు. 10న ముక్కిన పట్టుకున్న రేషన్ బియ్యం వేలం రేషన్ బియ్యం తాగిన ఉదయం 11 గంటలకు కమ్మారెడ్డి పాసెంజర్ కారణంగాట్లు తాసిల్దార్ తెలిపారు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న 36 కంటే 30 కిలోలు కామారెడ్డి అడ్డు రేషన్ దుకాణంలో లారీ భారీ వర్షాలకు నడిచే ముక్కిపోయిన 111 క్వింటాళ్ల బియ్యం అన్నాయని వీటిని వేలం వేస్తున్నట్లు తాసిల్దార్ పేర్కొన్నారు చెల్లించాల్సి ఉంటుందని మీకు మొత్తం

## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ ..

పోలీస్ కమిషనర్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్/డిసెంబర్/ 8** డిసెంబర్ 11,14,17 తేదీలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (కొణిజర్ల,రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం ) అదేవిదంగా డిసెంబర్ 14 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ,నేలకొండపల్లి, తిరుమలాయపాలెం) డిసెంబర్ 17 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 17న ఎన్నికల ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి) అదేవిదంగా అయా తేదీలలో ఆయా మండలల్లో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

## మద్యం తాగి గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవు..

నేటి సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలు ..

వైరా ఎస్ఐ పుష్పాల రామారావు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా డిసెంబర్ 8** మద్యం తాగి గొడవలు సృష్టిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు, స్థానిక సంస్థలు ఎన్నికల నేపథ్యంలో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించడం కానీ గొడవలు పెట్టడం గాని చేయవద్దని ఆయన సూచించారు. మంగళవారం సాయంత్రం నుండి ఈ నెల 11 సాయంత్రం వరకు వైరా మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరు నిబంధనలో అతిక్రమించోద్దని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని అలాకాకుండా మద్యం మత్తులో గొడవలకు కారణం అయితే అలాంటి వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా 144 సెక్షన్ నిబంధనలను అతిక్రమించిన చర్యలు తప్పవు అన్నారు. మత్తుకు బానిస కావడం మీ జీవితానికి ప్రమాదం అని మత్తు అనేది మీ ఆరోగ్యతోపాటు మీ జీవితాన్ని కూడా పూర్తిగా పాడు చేస్తుందని మీకున్న బందలను కూడా దూరం చేస్తుందని తెలిపారు. ఎప్పటికప్పుడు పోలీసులు నీకు ఉంటుందని ఎక్కడైనా మద్యం తాగి పట్టుబడ్డ కేసు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా విధులకు ఆటంకం కలిగించిన చర్యలు తప్పవని ఎస్ఐ రామారావు తెలిపారు.

## మందపల్లి నాగమణి విజయం తథ్యం వన్‌సైడ్ వార్‌గా నిలుస్తోందని ఏం.వి.పాలెం గ్రామ ప్రజలు స్పష్టం





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8** ఖమ్మం జిల్లా ఏం.వి.పాలెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి మందపల్లి నాగమణి విజయం శాస్వతమైపోయిందనే వాతావరణం గ్రామమంతా నెలకొంది. స్థానికులు "ఈ ఎన్నిక పూర్తిగా వన్‌సైడ్ నాగమణి గెలుపు ఖాయం" అని స్పష్టం చేస్తున్నారు. గ్రామంలో ఇటీవల జరిగిన ప్రచార కార్యక్రమాలు రోజులక్రితం ఊపందుకోగా, మద్దతుదారులు, గ్రామస్తులలో కనిపిస్తున్న ఉత్సాహం ఎన్నికల ఫలితంపై స్పష్టమైన సంకేతాలను ఇస్తోంది. మిరప కూలీలతో డోర్ టు డోర్ ప్రచారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మందపల్లి నాగమణి బృందం శుక్రవారం ఉదయం నుంచే మిరప చెల్లలో కూలీలు పనిచేస్తున్న వారిని ప్రత్యేకంగా కలిసి మాట్లాడింది. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ధరలు, మధ్యవర్తుల దోపిడీ వంటి అంశాలపై నాగమణి వారితో చర్చించి, గెలిస్తే పంచాయతీ స్థాయిలో రైతు కూలీలకు అనుకూల విధానాలను అమలు చేస్తామన్న హామీ ఇచ్చింది. కూలీలు కూడా తమ సమస్యలను వినేందుకు ముందుకు వచ్చిన నాయకురాలిని అభినందిస్తూ మద్దతు ప్రకటించారు. పత్తి చేలలో రైతులతో సమావేశం తదుపరి, ఆమె బృందం గ్రామ శివారులోని పత్తి చేలలో వ్యవసాయం చేస్తున్న రైతులను కలిసి మట్లాడింది. రైతులు నీటి కొరత, విత్తనాల ఖర్చులు, ఎరువుల ధరలు, పంట బీమా వంటి అంశాలను వివరించగా, నాగమణి పంచాయతీ పరిధిలో ఉన్న సవాళ్లను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. రైతులు గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకత్వం కావాలంటూ కాంగ్రెస్ అభ్యర్థి పట్ల విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ రోజంతా సాగిన ప్రచారంలో నాగమణి మరియు ఆమె కార్యకర్తలు గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, మహిళా సంఘాలు, యువత, వృద్ధులను ఒక్కొక్కరిని కలుసుకుని ఓటు అభ్యర్థించారు. యువత ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు, స్పోర్ట్స్ ఫెసిలిటీస్, గ్రామంలో స్ట్రీట్ లైటింగ్, డ్రైనేజీ సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. వీటన్నింటికీ ఆమె సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక వివరించారు. గెలుపు గాలి కాంగ్రెస్ వైపు? గ్రామంలో కనిపిస్తున్న ప్రజా స్పందన, డోర్ టు డోర్ ప్రచారానికి వచ్చిన సహకారం చూస్తుంటే, ఏం.వి పాలెంలో నాగమణి గెలుపు ఖాయం అని స్థానికులు చెబుతున్నారు."గ్రామానికి సేవ చేసే నాయకురాలు కావాలి నాగమణి గెలిస్తే గ్రామం మారుతుంది" అని పలువురు మహిళలు ప్రచారంలో పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల హెూరాహెూరీ గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏం.వి.పాలెంలో వాతావరణం కాస్త రాజకీయంగా రసవత్తరంగా మారినప్పటికీ, ప్రజాభిప్రాయం మాత్రం స్పష్టంగా కాంగ్రెస్ అభ్యర్థి వైపే మొగ్గచూపుతోందని ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు చెబుతున్నారు.

# పల్లెల్లో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం







గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తాం: అభ్యర్థి సుంకు అంజయ్య

**తరిగోప్పుల(అక్షర రేఖ)డిసెంబర్:08**ఱతరిగోప్పుల: జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ఆదేశాల మేరకు పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి బాలయ్య ఆద్వర్యంలో తరిగోప్పుల మండలం పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుంకు అంజయ్య ఉంగరం గుర్తు కే ఓటు వేయాలని ప్రచారా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అన్ని వార్డుల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి 6 గ్యారంటీలు, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల కే వంట గ్యాస్, 200 యూనిట్ల గృహ జ్యోతి ఉచిత కరెంటు, రైతుల రుణమాఫీ, సన్న బియ్యం కార్యక్రమం, రైతు భరోసా, భూభారతి పోర్టల్, నిరుద్యోగులకు గవర్నమెంట్ ఉద్యోగాలు, పింఛన్లు, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికే ఓటు వేయాలని ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలను కోరుకోవడం జరిగింది. మన గ్రామంలో ఉన్న అభివృద్ధి పనులు నెరవేర్చుతానని హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1 వ వార్డ్ ఎండబట్ల కుమారస్వామి 2 వ వార్డ్ ఎనమల్ల మమత 3 వ వార్డ్ పాకాల సాంబయ్య 4 వ వార్డ్ ఎండబట్ల మనోహర్ 5 వ వార్డ్ కందుల సిద్దమ్మ – యాదగిరి 6 వ వార్డ్ పాకాల వెంకట లక్ష్మీ – అంజయ్య 7 వ వార్డ్ బెజ్జం భవానీ – రవి 8 వ వార్డ్ ఎండబట్ల చంద్రమౌళి గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## ఈర్లపూడి సర్పంచ్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తు ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8** రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామపంచాయతి ఎన్నికలలో , ౧ణూ, జూ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి కెళోత్ గీతాదేవ్ సింగ్ కత్తెర గుర్తు కు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారితో పాటు తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగేందర్ రాష్ట్ర మహిళా నాయకురాలు బానోత్ సుజాత మంగీలాల్, ఖమ్మం జిల్లా నాయకులు, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు కెళోత్ దేవ్ సింగ్, నాగేంద్ర బాబు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ తదితరులు పాల్గొని వారి విజయ్యాన్ని కాంక్షించారు.

## అన్నారుగూడెం మహా కూటమి సర్పంచ్ అభ్యర్థిగా గొడ్ల ప్రభాకర్ ...



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తల్లాడ డిసెంబర్ 8** మహాకూటమి బలపరిచిన ( దొడ్డ శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ, కొమ్మినేని వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు (కెవి ),మాజీ ఎంపీటీసీ గోవిందు విజయమ్మ ,మాజీ ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ ,సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం ,సిపిఎం పార్టీ నాయకులు పులి వెంకట నరసయ్య , పొన్నం కృష్ణయ్య ,టిడిపి నాయకులు దుగ్గినేని వెంకటయ్య , బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు , దొడ్డ చిన్న శ్రీనివాసరావు ,సుంకర రోశయ్య మరి కొంతమంది గ్రామ ప్రముఖుల ఆశీస్సులతో అన్నారుగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గొడ్ల ప్రభాకర్ ను ప్రకటించారు.

## అంబడిపూడి రాజ్యలక్ష్మి కి నివాళులర్పించిన మల్లి బాబుయాదవ్ ...



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8 వైరా** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబడిపూడి రంగయ్య సతీమణి అంబడిపూడి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలకు మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసుకుని, వారి సహ ధర్మచారిణి గా కుటుంబ బాధ్యతలు నిర్వర్తించి స్వర్గస్తులయ్యారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల హనుమంతరావు బానోతు నరసింహ నాయక్, గుంటుపల్లి శోభన్ బాబు, పసుమర్తి రామచంద్రయ్య, మాగం వెంకటేశ్వర్లు, మల్లెల అనంత రాములు, శబరి నాథ్, బత్తుల ఉపేందర్, పల్లె వెంకటనారాయణ, షేక్ ఫతే మహమ్మద్, కొమ్మినేని శ్రీనివాసరావు, ధనియాకుల మాధవరావు, చంద్రశేఖర్, కటకం శ్రీనివాసరావు అంబడిపూడి పకీరయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ధరావత్ లాలు, పల్లె వెంకట్రా ములు, పల్లె నాగేశ్వరరావు, పల్లంకొండ బ్రహ్మం, జాటోత్ రామా నాయక్, అంబడిపూడి వెంకన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సక్సెస్..

-మొదటిపేజీ తరువాయి

విక్రమార్కతోపాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాశ్ సత్యార్థి, అపోలో గ్రూపుల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శోభన కామినేని, ట్రంప్ గ్రూపు డైరెక్టర్ ఎరిక్ స్విడర్ తదితరులు ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి పలువురు పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. పలు రాష్ట్రాల పెట్టుబడిదారులు, కన్సల్టెంట్లు, బ్యాంకింగ్ ప్రతినిధులు, అనేక రంగాల ప్రముఖులు తరలి వచ్చారు. ప్రధాన వేదిక కిక్కిరిసిపోవడమే కాకుండా పలువురు ప్రతినిధులు నిలబడే ఉండాల్సి వచ్చింది. దాంతో, కార్యక్రమ వ్యాఖ్యాతలు పలుమార్లు వారిని కూర్చోవాలని పిలుపునివ్వాల్సి వచ్చిందంటే సదస్సు ఏ స్థాయిలో విజయవంతం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు. ఇక, 'రండి.. మా రాష్ట్రంలోని అవకాశాలు చూడండి' అని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిస్తే.. వాటిని అందిపుచ్చుకునేందుకు సిద్ధం అంటూ పెట్టుబడిదారులు ఒప్పందాలు చేసుకున్నారు. నిజానికి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ కంపెనీలను ఆహ్వానించడానికి ఇప్పటి వరకూ ప్రభుత్వ ప్రతినిధులు స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లేవారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుల్లో పాల్గొనేవారు. కానీ, దానికి భిన్నంగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారిగా దావోస‌నే హైదరాబాద్‌కు తీసుకొచ్చారు.
హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహించిన సదస్సు సూపర్ హిట్ అయింది. తొలిరోజే ఏకంగా 35కిపైగా సంస్థలు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. గత పదేళ్లలో ఎప్పుడూ లేనట్లుగా తెలంగాణకు ఒక విజన్‌ను రూపొందించి.. రాష్ట్రాభివృద్ధికి భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రపంచ ఆర్థిక వేదిక ఎండీ నుంచి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతినిధి ఎరిక్ స్విడర్ వరకూ ప్రతి ఒక్కరూ ప్రశంసల్లో ముంచెత్తారు.

**ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ రూ.41 వేల కోట్లు**

తొలిరోజు ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ 41 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలను చేసుకుంది. ఈ సంస్థ తరఫున సమ్మిట్‌కు హాజరైన దాని డైరెక్టర్ ఎరిక్ స్విడర్ అయితే సీఎం రేవంత్‌ను ఆకాశానికి ఎత్తేశారు. అంతేనా.. రాబోయే పదేళ్లలో లక్ష కోట్లు పెట్టుబడి పెడతామని ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి రూ.75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, డీప్ టెక్ హబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే, పునరుత్పాదక విద్యుత్తు, ఈవీ ఇన్ఫ్రా విస్తరణకు విన్ గ్రూప్ రూ.27,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

**పెట్టుబడులు పెట్టిన ఇతర సంస్థలు ఇవే..**

స్థానిక వెంచర్లకు సిడ్బీ స్టార్టప్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ సంస్థ రూ.1,000 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దీనికితోడు వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు రూ.1000 కోట్లను పెట్టుబడి పెట్టనుంది.
ఎవ్రెన్/యాక్సిస ఎనర్జీ రూ.31,500 కోట్లతో సోలార్ పవర్, విండ్ పవర్ మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది.
మేఘా ఇంజనీరింగ్ గ్రూప్ రూ.8 వేల కోట్లతో సోలార్, పంప్డ్ స్టోరేజ్, ఈవీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది.
ఏరో స్పేస్, డిఫెన్స్ రంగాల్లో నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్ హాలింగ్ (ఎంఆర్‌వో)తోపాటు కార్గో విస్తరణకు జీఎంఆర్ గ్రూప్ రూ.15,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది.డిఫెన్స్, ఏవియానిక్స్ తయారీకి అపోలో మైక్రో సిస్టమ్ లిమిటెడ్ రూ.1,500 కోట్లు పెట్టుబడులకు సిద్ధపడింది.
సోలార్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో మిస్సైల్ భాగాలు, ఏరో ఇంజన్ స్ట్రక్చర్‌కు రూ.1,500 కోట్లు, ఎంపీఎల్ లాజిస్టిక్స్ కంపెనీ రూ.700 కోట్లు, టీవీఎస్ ఐఎల్‌పీ రూ.200 కోట్లు పెట్టుబడులకు ముందుకొచ్చాయి.
రెన్యూసిస్, మిడ్‌వెస్ట్, అక్షత్, గ్రీన్ టెక్ ఎలక్ట్రానిక్స్, హైడ్రోజన్ టెక్ విస్తరణకు రూ.7,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి.
డిస్ట్రిబ్యూటెడ్ హైడ్రోజన్ టెక్నాలజీ రంగంలో సోహీ టెక్ ఇండియా రూ.1,000 కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కృష్ణా పవర్ యుటిలిటీస్ రూ.5,000 కోట్లు, సిమెంట్ రంగ విస్తరణకు అల్ట్రా బ్రైట్ సిమెంట్స్, రెయిన్ సిమెంట్స్ రూ.2000 కోట్లకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.
సీతారాం స్పిన్నర్స్ రూ.3 వేల కోట్లతో టెక్స్‌టైల్ యూనిట్ నెలకొల్పనుంది.
షోలాపూర్ తెలంగాణ టెక్స్‌టైల్ అసోసియేషన్ అండ్ జీనియస్ ఫిల్టర్స్ పవర్ లూమ్ టెక్నికల్ యూనిట్ రూ.960 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది.
ప్రముఖ సంస్థ అతిరథ్ హోల్డింగ్స్ రాష్ట్రంలో 25 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు నెలకొల్పనుంది. వీటిని స్థాపించేందుకు 4 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది.
హైదరాబాద్‌లో అత్యాధునిక విశ్వవిద్యాలయం, వైద్య విద్య, పరిశోధనా కేంద్రం నిర్మాణానికి రూ.200 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు అపోలో గ్రూప్ ఒప్పందం చేసుకుంది. రాబోయే మూడేళ్లలో రూ.1700 కోట్ల పెట్టుబడి పెడుతున్నామని, ప్రోటాన్ థెరపీ, ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.
అంతర్జాతీయ మోటార్ స్పోర్ట్స్ సంస్థ సూపర్ క్రాస్ ఇండియా తెలంగాణలో ప్రపంచస్థాయి రేసింగ్ ట్రాక్, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఇది క్రీడా పర్యాటకం అభివృద్ధికి దోహదం చేయనుంది.
యూనివర్సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఆధునిక నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

**విభిన్న రంగాల్లో వేల కోట్ల పెట్టుబడులు**

రైజింగ్ సదస్సుల్లో విభిన్న రంగాల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, విద్యుత్, రవాణా, విద్య, వైద్యం, పర్యాటకం, వినోదం.. ఇలా పలు రంగాల పారిశ్రామికవేత్తలు తెలంగాణ ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఒక్క ఇంధన రంగంలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు తరలివచ్చాయి. తద్వారా 1,52,300 మందికి ఉద్యోగాలు కల్పిస్తామంటూ 14 సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఫ్యూచర్ సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు రిలయన్స్‌కు చెందిన వంతారా ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తొలి రోజు డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పలు పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేశారు.

# రెండేళ్ల మొండిచేయి

హైదరాబాద్

'కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెండేళ్లు. తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కడగండ్లకు రెండేళ్లు. రెండేళ్ల మొండిచేయి ఇది. ఒక ప్రభుత్వానికి మొదటి రెండేళ్ల సమయం అనేది అత్యంత కీలకం. ప్రభుత్వ విజన్ ఏమిటో..విధానం ఏమిటో.. అభివృద్ధి, సంక్షేమం పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో తేటతెల్లం అవుతుంది. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన సమయంలో దాదాపు సగం పూర్తయ్యింది. ఇక మిగిలింది రెండేళ్ల కాలమే. చివరి ఏడాదైతే ఎన్నికల హడావుడి, కోడ్‌తోనే సరిపోతుంది. రేవంత్ రెండేళ్ల పాలనను నిర్వచించాలంటే.. మూడేమూడు మాటలు నిస్సారం, నిష్ఫలం, నిరర్థకం'అని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం తెలంగాణభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో 'రెండేళ్ల కాంగ్రెస్ పాలన%–% వైఫల్యాలపై బీఆర్ఎస్ చార్జిషీట్'ను హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై పలు విమర్శలు గుప్పించారు.

**ఒక్కరోజు బాగోతంగా ప్రజా దర్బార్**

'సీఎం కార్యాలయంలో ప్రతిరోజూ నిర్వహిస్తామన్న ప్రజాదర్బార్ ఒక్కరోజు బాగోతమైంది. సీఎంతోపాటు మంత్రులు కూడా రావడం లేదు. ప్రగతిభవన్ ముందున్న ఇనుప గ్రిల్స్ తీసేసి షో చేసిన బిల్డప్ బాబాయ్ రేవంత్‌రెడ్డి. ప్రజాభవన్ కాంగ్రెస్ నేతల జల్సాలు, విందులు, వినోదాలకు కేరాఫ్‌గా మారింది. డిప్యూటీ సీఎం ఫ్యామిలీ సెటిల్‌మెంట్‌లు, సాయంత్రంగానా భజానాలు, సంగీత్‌లు, పెళ్లిళ్లు, రిసెప్షన్లతోని ప్రజాభవన్ ప్రీమియం భవన్‌గా, ఢిల్లీ బాసులకు గెస్ట్ హౌస్‌గా మారింది'అని హరీశ్‌రావు అన్నారు.

**రెండేళ్ల పాలనలో విధ్వంసం**

'రెండేళ్ల పాలనలో ప్రజాధనం కొల్లగొట్టి తమ సొంత సంపాదనపై సీఎం, మంత్రులు దృష్టి పెట్టారు. బరి తెగించి భారీ కుంభకోణాలకు పాల్పడుతున్నారు. ఇంత ప్లాన్డ్‌గా, ఇంత ఆర్గనైజ్డ్‌గా కరప్షన్ చేసిన ముఖ్యమంత్రి, మంత్రులు దేశంలో ఎక్కడ ఉండరు. కరప్షన్ కాలేజీ పెడితే తెలంగాణ కాంగ్రెస్ పాలనే సిలబస్. ఆరు గ్యారంటీలు అటకెక్కించిండు. అమలులో అట్టర్ ఫ్లాప్ అయ్యిండు. హైడ్రా పేరిట కూల్చివేతల అరాచకంతో సృష్టించాడు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ ఆగమైపోయింది'అని అన్నారు.

**కాంగ్రెస్ అసలు పేరు స్కాంగ్రెస్**

'కాంగ్రెస్ పార్టీ స్కాంల వారసత్వాన్ని రేవంత్ కూడా కొనసాగిస్తున్నాడు. ఆర్ఆర్ ట్యాక్స్, భట్టి ట్యాక్స్, ఉత్తమ్ ట్యాక్స్, పొంగులేటి ట్యాక్స్, ఎనుముల బ్రదర్స్ ట్యాక్స్ పేరిట దోచుకుంటున్నారు. హైడ్రా పేరిట విలువైన భూములు కొల్లగొట్టే స్కాం.. మూసీ సుందరీకరణ పేరిట పరీవాహక భూములు బుక్కే స్కాం, 450 ఎకరాల హెచ్‌సీయూ భూములను చెరబట్టే బడా స్కాం. ఫ్యూచర్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ దందాలు చేసుకునే స్కాం. హిల్ట్‌పి పేరిట రూ.5 లక్షల కోట్ల స్కాం. రూ. 50 వేల కోట్ల పవర్ స్కాం. ఫెయిల్ అయిన వైద్య విద్యార్థులను పాస్ చేసి మెడికల్ స్కాం”అని హరీశ్‌రావు విమర్శించారు.

**కేసీఆర్ పథకాలు రద్దు**

'గత ప్రభుత్వాలవైనా ప్రజలకు మేలు చేసే పథకాలను కేసీఆర్ అమలు చేశారు. వైఎస్ ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను యథాతథంగా అమలు చేశారు. రేవంత్ మాత్రం వ్యక్తిగత ద్వేషంతో కేసీఆర్ తెచ్చిన పథకాలను ఆపి పేద ప్రజలకు సంక్షేమాన్ని దూరం చేస్తున్నారు. చెరిపేస్తే చెరిగిపోయేది కాదు కేసీఆర్ పేరు'అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**ఆత్మహత్యలు పెరిగాయి**

రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత రెండేళ్లలో 822 మంది రైతులు, 48 మంది నేతన్నలు, 116 మంది గురుకుల విద్యార్థులు, 179 మంది ఆటో డ్రైవర్లు, 27 మంది రిటైర్డ్ ఉద్యోగులు, ఐదుగురు బిల్డర్లు, ఒక బీసీ ఆత్మహత్య చేసుకున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులివ్వలేదు కానీ...బడా కాంట్రాక్టర్లకు మాత్రం రూ.9000 కోట్లు విడుదల చేసిండు. కమీషన్లు దండుకునేందుకు రేవంత్ స్పెషల్ స్కీం తెచ్చాడు. యంగ్ ఇండియా స్కూళ్ల స్కాం త్వరలో బయటపెడుతాం.'అని హరీశ్‌రావు అన్నారు. 'ప్రజల సొమ్మునువాడి సొంత ఇమేజ్ పెంచుకునేందుకు మెస్సీతో మ్యాచ్ అంటూ పీఆర్ స్టంట్‌లు వేస్తున్నావ్. హోం శాఖ నీ దగ్గరే ఉంది..పెరుగుతున్న క్రైమ్ రేట్‌కు సమాధానం చెప్పాలి. ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు నీకు దగ్గర్లోనే ఉన్నాయి'అని హెచ్చరించారు.

**అందరికీ...**

'ఆరు గ్యారంటీల పేరుతో ఆడబిడ్డలను రేవంత్ సర్కార్ నిలువునా మోసం చేసింది. 17శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల నోట్లో మట్టి కొట్టారు. మైనారిటీలకు ద్రోహం చేశారు. ఆటో సోదరుల కష్టాల పాలయ్యారు. రెండేళ్లలో జర్నలిస్టులకు కనీసం అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. ఒక్క ప్లాటు కూడా ఇవ్వలేదు. సాగునీటి రంగంలో చేసింది సున్నా. రెండేళ్లలో నువ్వు ఎన్ని ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇచ్చావో దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయి రేవంత్‌రెడ్డి'అని హరీశ్‌రావు అన్నారు.

# బ్రాండ్‌కు తగ్గేదేలే!

మహబూబ్‌నగర్

పంచాయతీ ఎన్నికల వేళ బ్రాండెడ్ మద్యానికి తగ్గేదేలేదని ఓటర్లు సర్పంచ్ అభ్యర్థులకు తేల్చి చెబుతున్నారు. చీప్ లిక్కర్ తాగేవారు కూడా మీడియం రేంజ్ మద్యం ఇవ్వాలని అడుగుతున్నారు. దీంతో అభ్యర్థులకు ఖర్చు తడిసి మోపెడవుతోంది. ఉదయం లేచిన దగ్గర నుంచి వెంట నడిచే వారికి టిఫిన్లు, టీ, కాఫీలు, మధ్యాహ్నం తర్వాత నుంచి దావత్‌లు ఉండాల్సిందే. ఇంటికి కిలో చికెన్ చొప్పున కూడా అభ్యర్థులు ఆఫర్ చేస్తున్నారు. మొత్తం ఖర్చులో మద్యం, చికెన్‌కే ఎక్కువ ఖర్చవుతోంది. ఎన్నికల్లో గెలిచేందుకు అవతలి అభ్యర్థి కంటే టాప్ బ్రాండ్ మద్యం ఇవ్వాల్సి వస్తోందని అభ్యర్థులు చెబుతున్నారు. గతంలో మాదిరిగా 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు కొనుగోలు చేస్తారని ఐఎంఎల్ డిపోల్లో స్టాక్ చేస్తే వాటిని ఎవరూ తీసుకెళ్లడం లేదు. గతంలో ఓసీ, ఐబీ, ఎంసీడైట్ వంటి ప్రీమియం బ్రాండ్ల మాదిరిగా పంపిణీ చేసేవారు. కానీ, ఇప్పుడు ఓసీ ఎవరూ కొనుగోలు చేయడం లేదు. ఐబీ, ఎంసీడైట్, రాయల్ స్టాగ్, రాయల్ గ్రీన్, రాయల్ చాలెంజ్, బ్లెండర్స్ ప్రైడ్, సిగ్నేచర్ లాంటి బ్రాండ్ల మద్యం కొనుగోళ్లు మాత్రమే జరుగుతున్నాయి.

మద్యం డిపోల్లో సీలింగ్....

ఎక్సైజ్ పాలసీ గత నెలలో ముగిసి డిసెంబరు 1 నుంచి నూతన పాలసీ ప్రారంభమైన విషయం తెలిసిందే. లక్కీడిపలో దుకాణాలు దక్కించుకున్న వారు ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్నారు. అయితే మీడియం రేంజ్ బ్రాండ్ల ఇండెంట్ బాగా కోరుతుండటంతో ఐఎంఎల్ డిపోల నుంచి సరఫరా కాని పరిస్థితి ఏర్పడింది. ఒక ట్రక్ వస్తే ఒక్కో దుకాణానికి 4 నుంచి 5 కాటన్ల మద్యం మాత్రమే ఇవ్వాలని సీలింగ్ పెట్టుకున్నారు. ఐబీ, ఎంసీడైట్, రాయల్‌స్టాగ్, రాయల్ ఛాలెంజ్, రాయల్ గ్రీన్, బ్లెండర్స్ ప్రైడ్, సిగ్నేచర్‌కు సంబంధించి ప్రస్తుతం సీలింగ్ విధించారు. ఒక్కో దుకాణానికి 5 కాటన్లను మించనివ్వడం లేదు. దీనికి తోడు దుకాణదారులు అడ్వాన్సులు కూడా చెల్లిస్తున్నారు. ఈ బ్రాండ్ల మద్యం కంపెనీకి ప్రభుత్వం నుంచి కొంత పేమెంట్ పెండింగ్‌లో ఉన్నందుకు ఆయా కంపెనీలు సరఫరా తక్కువ చేశాయనే అనిపిస్తోంది. అయితే గతంలో కంటే మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి రెండు ఐఎంఎల్ డిపోలు ఉండగా సేల్స్ రెట్టింపు అయ్యాయి. సుమారు రెండింటిలో కలిపి ఒక్క లిక్కర్ మాత్రమే రోజుకు రూ.15 కోట్ల వరకు సరఫరా అవుతుంది. బీర్ కలుపుకుంటే రూ.22 కోట్ల వరకు ఉండొచ్చు. గతంలో ఇందులో సగం మాత్రమే ఒకరోజు అమ్మకాలు ఉండేవని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు.

## మా విజన్‌కు విద్యుత్తే ప్రధానం

-మొదటిపేజీ తరువాయి

ఫ్యూచర్ సిటీలో 'ద జస్ట్ ట్రాన్సిషన్ ఇన్‌టు 2047: పవరింగ్ తెలంగాణ ఫ్యూచర్' అనే అంశంపై జరిగిన చర్చాగోష్టిలో భట్టి పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యాన్ని, విద్యుత్ రంగంలో మార్పుల ఆవశ్యకత, ప్రణాళికలు, సహకారం గురించి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ విజన్‌కు విద్యుత్ వ్యవస్థే కేంద్ర బిందువు లాంటిదని చెప్పారు. పారిశ్రామీకరణ, ఉద్యోగ సృష్టి, వ్యవసాయ శ్రేయస్సు, జీవన ప్రమాణాల నాణ్యతను విద్యుత్ వ్యవస్థ నిర్దేశిస్తుందన్నారు. అందుకే రాష్ట్రాభివృద్ధి వ్యూహంలో ఇంధన మార్పు, వాతావరణ చర్యలను చేర్చామని పేర్కొన్నారు.
100 శాతం స్వచ్ఛ వాహనాల రవాణా వ్యవస్థ, 2030 నాటికి దేశంలోనే ఈ%–%బస్సులను ఎక్కువగా వినియోగించే నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం, ప్రస్తుతమున్న 11.4 గిగావాట్లకు తోడు మరో 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తి కోసం ఇప్పటికే రోడ్ మ్యాప్ తయారు చేసుకున్నట్లు వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం, అటవీ ప్రాంతాల విస్తరణ, కర్బన ఉద్గారాలు తక్కువగా ఉండే పారిశ్రామిక వృద్ధిని తెలంగాణ భవిష్యత్ కార్యాచరణగా నిర్దేశించుకున్నాం. 2047 నాటికి పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా 1.39 లక్షల మెగావాట్ల కంటే ఎక్కువ విద్యుత్ అవసరమవుతుందని అంచనాలున్నాయి. అందుకు పునరుత్పాదక ఇంధనాలతోపాటు నిల్వ సౌకర్యం, అవసరమైనంత థర్మల్ సామర్థ్యం, డిజిటల్ గ్రిడ్, పంపిణీ వ్యవస్థలు కావాలని అభిప్రాయపడ్డారు. సదస్సులో ఇదం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ అజిత్ పండిట్, ఎన్టీపీసీ గ్రీన్ సీఈవో సరిత్ మహేశ్వరి, మహాలక్ష్మి గ్రూప్ ఫౌండర్ హరీశ్ యార్లగడ్డ, ఈవై పార్ట్‌నర్ మహ్మద్ సైఫ్, నెట్‌జీరో ట్రాన్స్‌మిషన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నేత్రా వాల్కవాకర్, 'ఆస్కి' ప్రొఫెసర్ రాజ్‌కిరణ్ వి. బిలోలికర్, తదితరులు ప్యానెల్ స్పీకర్లుగా వ్యవహరించారు.

# తెలంగాణ నంబర్ వన్!

-మొదటిపేజీ తరువాయి



తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు చేశారు. చివరకు, 2014లో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో రాష్ట్ర ఏర్పాటు కల సాకారమైంది. దేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047 నాటికి వందేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో అప్పటికి మనం ఏం సాధించగలమో చెప్పాలని నేను నిపుణులను కోరాను. అప్పుడే 'తెలంగాణ రైజింగ్– 2047' దార్శనికతకు బీజం పడింది. మనం ఏదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో భాగంగా ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం. ప్రజల మద్దతూ కోరతాం. భవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నాం. అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నాం. ఈ విజన్ రూపొందించడంలో సహాయపడిన వారందరికీ ధన్యవాదాలు” అని వ్యాఖ్యానించారు. అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు సదస్సుకు రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇక్కడికి వచ్చిన వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు తెలిపారు. వారి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.
“తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. సానుకూల వాతావరణమూ ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించాం. దేశ జనాభాలో రాష్ట్ర జనాభా 2.9 శాతం. కానీ, జీడీపీలో 5 శాతం వాటాను తెలంగాణ అందిస్తోంది. 2047 నాటికి దీనిని 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం” అని ముఖ్యమంత్రి వివరించారు. విజన్‌లో భాగంగా తెలంగాణను సేవలు, తయారీ, వ్యవసాయ రంగాలుగా విభజించామని, ఇలా మూడు భాగాలుగా విభజించి ప్రాంతాలవారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న మొదటి రాష్ట్రం దేశంలో తెలంగాణేనని అన్నారు. ఇందులో భాగంగానే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్) మోడళ్లను నిర్దేశించుకున్నామని చెప్పారు.

**గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా..**

“గ్వాంగ్ డాంగ్ ప్రాంతం చైనాలోని ప్రావిన్స్‌లు అన్నిటికంటే పెద్దది. గడిచిన 20 ఏళ్లలో ఆ ప్రావిన్స్ ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించింది. తెలంగాణలో మేం కూడా అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నాం. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు. కానీ, సాధించగలం. ఈ విషయంలో మా టీమ్‌కు నేను చెప్పేదొక్కటే..! కష్టంగా ఉంటే.. వెంటనే చేపడదాం! అసాధ్యం అని అనుకుంటే.. కొంత గడువు తీసుకుందాం” అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ప్రతినిధులను కోరారు. నిన్నటి కంటే ఇవాళ తాను ఎక్కువ విశ్వాసం.. నమ్మకంతో ఉన్నానని, మీరంతా ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నానని చెప్పారు. అందరి మద్దతుతో లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా నమ్ముతున్నానని చెప్పారు. తెలంగాణ రైజింగ్ అనేది అన్‌స్టాపబుల్ అని, వచ్చి దానిలో భాగస్వాములు కావాలని కోరారు.

**ప్రపంచంతోనే తెలంగాణ పోటీ**

“రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నందుకు సీఎం రేవంత్, మంత్రివర్గానికి అభినందనలు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకున్నది గ్లోబల్ విజన్. ఈ విజన్ చాలా గొప్పది. తెలంగాణ, బెంగళూర్ మధ్య పోటీ లేదు. తెలంగాణ ప్రపంచంతో పోటీపడుతోంది. భారీ ఎగుమతులు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్‌లకు కేంద్రంగా బెంగళూర్ ఉంది. హైదరాబాద్, బెంగుళూర్ దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాలు. దేశ అభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి పనిచేయాలి. దక్షిణ భారత దేశం జనాభాపరంగా చిన్నదే అయినా.. దేశ జీడీపీలో 31 శాతం వాటా ఉంది. 2030 నాటికి ఈ వాటా 40–45 శాతానికి పెరగనుంది. పెట్టుబడిదారుల్లో పూర్తి నమ్మకం ఉంది. అభివృద్ధి అనేది ఇంద్రజాలం కాదు. సంకల్పంతో నిజాయతీగా, కష్టపడి పనిచేస్తేనే సాధ్యమవుతుంది. సీఎం రేవంత్ మరింత బలపడాలి. సీఎం, మంత్రులు కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలి”

**భవిష్యత్తు కోసం ఎదురుచూడం.. నిర్మిస్తాం**

“భవిష్యత్తు కోసం ఎదురుచూడకుండా.. దానిని మనమే నిర్మించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పం. మేం వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి ఆలోచన భావితరాల అవసరాల కోసం, రేపటి తెలంగాణ కోసమే. ఫీనిక్స్ పక్షి స్ఫూర్తితో.. సృజనాత్మకత, మానవ మూలధనం, స్థిరత్వం, అంతర్జాతీయ పెట్టుబడులకు నెలవుగా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే 'తెలంగాణ రైజింగ్'కు శ్రీకారం చుట్టాం. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నాం. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోల్చిస్తే తెలంగాణ చిన్నదే అయినా.. దేశ జీడీపీలో 5 శాతం వాటాను కలిగి ఉంది. 2024–2025లో రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధిరేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదైంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. రాష్ట్ర సేవల రంగం వృద్ధిరేటు 11.9 శాతం కాగా, జాతీయ సగటు 10.7 శాతంగా ఉంది. రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 12.6 శాతం వృద్ధిరేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగింది. దేశంలోనే తొలి ఏఐ ఆధారిత గ్రామంగా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం 'రేపటి తెలంగాణ'కు మార్గదర్శిగా నిలిచింది.”

# దూసుకొస్తున్న బుల్లెట్ ట్రైన్!

అహ్మదాబాద్

బుల్లెట్ ట్రైన్ త్వరలోనే భారత్‌కు దూసుకురానుంది. అహ్మదాబాద్–ముంబై వాణిజ్య కారిడార్ మధ్య చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగంగా 2027 ఆగస్టులో తొలిసారిగా ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. 2029 ఏడాది చివరినాటికి దీన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. ముంబై–అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టుకు 2018లోనే రూపకల్పన జరిగింది. రైల్వే స్టేషన్లు, ట్రాక్‌ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గంటలకు 320 కి.మీ. వేగంతో దూసుకెళ్లే బుల్లెట్ ట్రైన్ కోసం ప్రత్యేకంగా గుజరాత్‌లో 8 స్టేషన్లు, మహారాష్ట్రలో 4 స్టేషన్లు నిర్మిస్తున్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే సబర్మతి నుంచి ముంబైకి 2 గంటలా 7 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. ఈ రైలు సబర్మతిలో బయల్దేరి అహ్మదాబాద్, వడోదర, భరూచ్, సూరత్, బిలిమోర, వాపి, బొయిసార్, విరార్, థానే మీదుగా ముంబైకి చేరుకుంటుంది. భారత్‌లో బుల్లెట్ ట్రైన్ వేగాన్ని గంటకు 350 కి.మీ.కే పరిమితం చేస్తున్నప్పటికీ.. 500 కి.మీ. వేగంతో దూసుకెళ్లినా తట్టుకునేలా ట్రాక్‌ను సిద్ధం చేస్తున్నారు. 2026 మార్చి నాటికి ట్రాక్ పనులు పూర్తవుతాయి. 2027ఆగస్టులో సబర్మతి నుంచి బిల్మోరా వరకు ట్రయల్ రన్ నిర్వహిస్తారు.

**జపాన్ సాంకేతికతతో ట్రాక్..**

బుల్లెట్ ట్రైన్ కోసం జపాన్ సాంకేతికతతో వయాడక్ట్ ట్రాక్ వేస్తున్నారు. దీనికోసం నదులపై ప్రత్యేకంగా బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు. మొత్తం 508 కిలోమీటర్ల దూరానికి 8 కిలోమీటర్లు మాత్రమే నేలపై ట్రాక్ వేస్తున్నారు. కొండలను తవ్వి 8 టన్నెళ్లను ఏర్పాటు చేశారు. మిగిలిన దూరమంతా మెట్రో రైలు తరహాలో పిల్లర్లమీదే ట్రాక్ వేస్తారు. మెట్రో రైళ్ల కోసం యాజమాన్య నిర్వహణ సంస్థలు పత్యేకంగా ట్రాక్‌లు,



స్టేషన్లను నిర్మిస్తున్నాయి. కానీ ఇవి ఇతర రైల్వే స్టేషన్లకు అనుసంధానంగా ఉండటం లేదు. కానీ, బుల్లెట్ ట్రైన్ కోసం మెట్రో, సాధారణ రైల్వే స్టేషన్లను కలిపేలా ప్రత్యేక స్టేషన్లను నిర్మిస్తున్నారు. అహ్మదాబాద్–ముంబై హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు కోసం జపాన్ సాంకేతిక సహకారం అందిస్తోంది. రూ.1,08,000 కోట్లలో 81 శాతం నిధులను జపాన్ ప్రభుత్వ బ్యాంకు జైకా అందిస్తోంది. ఆర్థిక సహకారం, సాంకేతిక నైపుణ్యం మినహా.. స్టేషన్లు, ట్రాక్‌ల నిర్మాణాలకు స్వదేశీ వనరులనే ఉపయోగిస్తున్నారు. ఎల్ అండ్ టీ దీనికి సహకారం అందిస్తోంది.

**బుల్లెట్ ట్రైన్ స్టేషన్ల ప్రత్యేకతలు...**

బుల్లెట్ ట్రైన్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న స్టేషన్లను... మెట్రో, రైల్వే స్టేషన్లను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్నారు. మెట్రో, రైల్వే స్టేషన్ల నుంచి నేరుగా బుల్లెట్ ట్రైన్ స్టేషన్‌కు వెళ్లేందుకు వీలుగా ప్రత్యేకంగా ర్యాంపులు, వంతెనలు, మూవింగ్ వాక్ ట్రాక్‌లూ, ఎస్కలేటర్లను నిర్మిస్తున్నారు. ప్రయాణికుల కోసం 700 సీట్లతో కూడిన వెయిటింగ్ హాల్‌తో పాటు బిజినెస్ మీటింగ్‌లు ఏర్పాటు చేసుకునే సదుపాయం కూడా కల్పిస్తున్నారు. ఎనిమిది అంతస్తుల్లో నిర్మించే ఈ స్టేషన్లలో మార్కెట్, సినిమాహాల్, కాన్ఫరెన్సు హాల్, 5స్టార్ హెూటల్‌ను నిర్మిస్తున్నారు. సబర్మతి–ముంబై బుల్లెట్ ట్రైన్ దేశ ఆర్థిక గమనాన్నే మార్చేస్తుందని అహ్మదాబాద్ నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎన్‌హెచ్‌ఆర్‌సీఎల్) ప్రిన్సిపల్ ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. అహ్మదాబాద్‌లోని ఎన్‌హెచ్‌ఆర్‌సీఎల్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన అమరావతి నుంచి పీఐబీ తరఫున వచ్చిన మీడియా ప్రతినిధులకు వివరాలు వెల్లడించారు.

# నెహ్రూ విశ్వాస ఘాతుకం

న్యూఢిల్లీ

మహెూన్నతమైన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ ముక్కలు చేసిందని, ఈ గీతం విషయంలో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ముస్లిం లీగ్ నాయకుడు మహమ్మద్ అలీ జిన్నా ఒత్తిడికి నెహ్రూ లొంగిపోయారని, వందేమాతరం ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందంటూ గీతంలో ముఖ్యమైన చరణాలు తొలగించారని మండిపడ్డారు. వందేమాతరం 150 వార్షికోత్సవంపై సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చను ప్రధాని మోదీ ప్రారంభించారు. జాతీయ గీతానికి అన్యాయం చేసిందెవరో భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ 1937లో వందేమాతరానికి వ్యతిరేకంగా ఉధృతంగా ప్రచారం చేసిందని వెల్లడించారు. దుష్ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన కాంగ్రెస్, నెహ్రూ అందుకు వత్తాసు పలికారని, గీతాన్ని ముక్కలు చేశారని ధ్వజమెత్తారు.

జిన్నా వ్యతిరేకించిన తర్వాత నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని, వందేమాతర గీతం ముస్లింలను రెచ్చగొట్టేలా, అసహనం కలిగించేలా ఉందంటూ ఆ లేఖలో పేర్కొన్నారని మోదీ గుర్తుచేశారు.

1937లో కోల్‌కతాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ గీతానికి నిజంగా అంత గొప్పదనం ఉందా? అంటూ సమీక్ష చేశారని తెలిపారు. అప్పట్లో కాంగ్రెస్ తీరు చూసి దేశంమొత్తం దిగ్భ్రాంతికి గురైందని, ఆ పార్టీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు జరిగాయని వెల్లడించారు. సామాజిక సామరస్యం ముసుగులో వందేమాతరాన్ని ముక్కలు చేయడం ద్వారా దేశాన్ని బుజ్జగింపు రాజకీయాల దిశగా నడిపించారని, చివరకు దేశం ముక్కలైందని ఆవేదన వ్యక్తంచేశారు.

**గాంధీజీ కోరినా అన్యాయం చేశారు**

"బంకిం దా(బంకించంద్ర చటర్జీ) 1875లో వంతేమాతరం గీతం రాశారు. వెంటనే ఇది స్వాతంత్ర్య సమరయోధుల గళాల్లో నినాదంగా మారింది. దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తినిచ్చింది. ప్రజల సంకల్పానికి ఒక ప్రతీకగా మారింది. బ్రిటిష్ సామ్రాజ్యానికి బలమైన సవాలుగా నిలిచింది. వందేమాతరాన్ని నిషేధించడానికి బ్రిటిష్ పాలకులు ఎన్నో కుట్రలు చేశారు. ఈ గీతాన్ని ప్రచురించకుండా, ఆలపించకుండా చట్టాలు తీసుకొచ్చారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు సాగించినా బంకించంద్ర చటర్జీ వెనక్కి తగ్గలేదు.

ఆత్మస్థైర్యంలో సవాలును ఎదుర్కొన్నారు. వందేమాతరం ఇచ్చిన బలంతో కొనసాగుతున్న స్వాతంత్ర్య పోరాటం పట్ల బ్రిటిషర్ల ద్వేషం ప్రదర్శించారు. 1905లో బెంగాల్‌ను విభజించారు. అయినా సరే వందేమాతరం ఒక శిలలా స్థిరంగా నిలిచే ఉంది. గత శతాబ్దంలో వందేమాతరం చాలా ప్రాచుర్యం పొందింది. దీన్ని జాతీయ గీతం మార్చాలని కోరుతూ మహాత్మాగాంధీ 1905లో లేఖ రాశారు. అయినప్పటికీ గీతానికి అన్యాయం జరిగింది. గాంధీజీ అభిమతాన్ని కూడా లెక్కచేయని శక్తివంతులైన వ్యక్తులెవరో ప్రజలు తెలుసుకోవాలి.

**ఎలాంటి సవాలునైనా తిప్పికొట్టగలం**

దేశానికి సవాళ్లు ఎదురైనప్పుడల్లా వందేమాతరం ఇచ్చిన స్ఫూర్తితో దీటుగా ప్రతిస్పందిస్తున్నాం. చరిత్రలో కొన్ని ఘట్టాలను పక్కనపెడితే.. ప్రతికూల పరిస్థితుల్లో దేశం



ఒక్కటవుతోంది. ఆహార భద్రత సంక్షోభం ఎదురైనప్పుడు మన రైతులు పెద్ద ఎత్తున ఆహార ధాన్యాలు పండించి ప్రజల ఆకలి తీర్చారు. ఇందుకు వందేమాతరమే స్ఫూర్తి. ఎమర్జెన్సీ మైండ్‌సెట్‌ను కూడా ఈ స్ఫూర్తి ఓడించింది.

యుద్ధాలు జరిగినప్పుడు మన సైనికులు శత్రువులను చిత్తు చేశారు. కోవిడ్%–%19 సంక్షోభాన్ని కలిసికట్టుగా అధిగమించాం. వందేమాతరం మనకు సమైక్యత, బలం, సామర్థ్యాన్ని అందిస్తోంది. ఎలాంటి సవాలునైనా మనం తిప్పికొట్టగలం. వందేమాతరం అంటే కేవలం ఒక గీతం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు బలమైన స్ఫూర్తి. 'స్వదేశీ' నినాదానికి మరింత బలం చేకూర్చాలి.

వందేమాతరమే మన మంత్రం. వందేమాతరం నేపథ్యాన్ని పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. ఇది విలువల ప్రవాహం. వేదాల్లోని సత్యాన్ని చాటిచెబుతోంది. భూమే మన తల్లి, మనం ఈ భూమి బిడ్డలం అని తెలియజేస్తుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మోదీ ప్రసంగిస్తున్న సమయంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అడ్డుతగలడానికి పలుమార్లు ప్రయత్నించారు. నినాదాలు చేశారు. మోదీ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలను తృణమూల్ కాంగ్రెస్ ఔట్‌సోర్సింగ్‌కు తీసుకున్నట్లుగా కనిపిస్తోందని చురక అంటించారు.

**ఆనాటి వైభవాన్ని పునరుద్ధరించాలి**

"పవిత్రమైన వందేమాతరం మనకు గర్వకారణం. 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ చరిత్రాత్మక ఘట్టానికి సాక్షిగా నిలుస్తున్నందుకు మనమంతా గర్వించాలి. వందేమాతరం దశాబ్దాలుగా మనకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంది. గీతానికి 50 ఏళ్లు పూర్తయిన సమయంలో మన దేశం బ్రిటిష్ పాలనలో ఉంది. 100 ఏళ్లు పూర్తయినప్పుడు దేశం ఎమర్జెన్సీ పడగ నీడలో ఉంది. అప్పట్లోదేశభక్తులను జైల్లో పెట్టారు. రాజ్యాంగం గొంతు కోశారు. దురదృష్టవశాత్తూ ఎమర్జెన్సీ సమయంలో చీకటి కాలం నడిచింది. గీతానికి ఇప్పుడు 150 ఏళ్లు పూర్తయ్యాయి. దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన వందేమాతరం వైభవాన్ని పునరుద్ధరించడానికి ఇదొక గొప్ప అవకాశం" అని మోదీ అన్నారు.

**భారతీయ విశ్వాసాలకు ప్రతీక**

"వందేమాతరం భారతీయ విశ్వాసాలు, విలువలకు ప్రతీక. ఈ గీతం దేశ సామరస్యం, బలాన్ని, సంస్కృతిని, మాతృత్వాన్ని సూచిస్తుంది. నేటికీ ప్రతి భారతీయుల గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో లక్షల మందిని ముందుకు నడిపించింది. పరాయి పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించాలన్న స్ఫూర్తిని రగిలించింది. దేశ సంకల్పానికి గుర్తుగా నిలిచింది."

ఓం బిర్లా, లోక్‌సభ స్పీకర్

**వందేమాతరం ముస్లింలకు వ్యతిరేకం కాదు**

"వందేమాతరం గీతం ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్నట్లు ఇన్నాళ్లూ తప్పుడు ప్రచారం జరిగింది. అప్పట్లో బెంగాల్ నవాబ్, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల అభిప్రాయాలనే ఇందులో ప్రస్తావించారు. కరువు కాలంలో పన్నుల పేరిట ప్రజలను పీడించిన పాలకుల గురించి ఆనంద్‌మఠ్ గ్రంథంలో రాశారు. ఆ గ్రంథంలోనే వందేమాతరం తొలుత ప్రచురితమైంది. దాంతో ఈ గీతం ముస్లింలకు వ్యతిరేకమనే వాదన మొదలుపెట్టారు. వందేమాతరం ముస్లింలకు వ్యతిరేకం అన్న వాదనలు ఏమాత్రం వాస్తవం లేదు. నిజాలు బహిర్గతం చేయడానికి ఇదే సరైన సమయం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వందేమాతరం స్థాయిని తగ్గించే ప్రయత్నం జరిగింది. తొలగించిన చరణాలు భారతీయతను వివరిస్తాయి. పూర్తి గీతం గురించి అందరూ తెలుసుకోవాలి"

%–% రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ మంత్రి

**బీజేపీ నేతలకు వందేమాతరం అర్థం తెలుసా?**

"ఒకరి విశ్వాసాలను మరొకరిపై రుద్దడానికి వందేమాతరం గీతాన్ని ఆయుధంగా వాడుకోవాలని చూడడం సరైంది కాదు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏనాడూ పాల్గొనని బీజేపీ నాయకులు ఇప్పుడు వందేమాతరం విలువల గురించి మాట్లాడుతున్నారు. వందేమాతరం స్ఫూర్తిని యథాతథంగా అలవర్చుకోవాలి. సొంతం ప్రయోజనాల కోసం దాన్ని వాడుకోవడం దారుణం. జాతీయ గీతాన్ని వారే సృష్టించినట్లు అధికార పార్టీ నాయకులు డ్రామాలాడుతున్నారు. ప్రజలను ఏమార్చాలని చూస్తున్నారు. జాతీయ గీతం రాజకీయ ఆయుధం కాకూడదు. బీజేపీ నాయకులకు వందేమాతరం అర్థం తెలుసా? విభజన శక్తులు ప్రజల్లో చిచ్చు పెట్టడానికి వందేమాతరం గీతాన్ని వాడుకుంటున్నాయి"

%–% అఖిలేశ్ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ

**హిందువులకే సొంతమన్నట్లు చిత్రీకరించారు**

వందేమాతరం గీతం హిందువులకే సొంతం అన్నట్లుగా 20వ శతాబ్దం మొదట్లో చిత్రీకరించారు. దీంతో ముస్లింలకు సంబంధం లేదన్నట్లుగా అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారు. వందేమాతరం హిందువులదే అని చెప్పిన వ్యక్తులే అసలు వివాదానికి కారకులు. హిందువులకు ఈ గొడవతో సంబంధం లేదు. వందేమాతరాన్ని ముక్కలు చేయడం వల్లే దేశం ముక్కలైందని ప్రధాని మోదీ ఆరోపించడం గర్హనీయం. వందేమాతరం స్ఫూర్తిని అందరూ అందిపుచ్చుకోవాలి"

%–% ఎ.రాజా, డీఎంకే ఎంపీ

**బెంగాల్ ఎన్నికల కోసమే బీజేపీ ఆరాటం**

వచ్చే ఏడాది జరిగే పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయంపై బీజేపీ దృష్టిపెట్టింది. రాజకీయ లబ్ధి కోసం వందేమాతరాన్ని వాడుకుంటోంది. వందేమాతరం ఆత్మను బీజేపీ హత్య చేస్తోంది. 1937 నాటి కాంగ్రెస్ తీర్మానం కంటే ఇప్పు డే ఎక్కువ అన్యాయం జరుగుతోంది. సరిగ్గా బెంగాల్ ఎన్నికల ముందే వందేమాతరంపై పార్లమెంట్‌లో చర్చ చేపట్టారంటే బీజేపీ అసలు ఉద్దేశం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. జాతీయ గీతాన్ని బీజేపీ నాయకులు సరిగ్గా ఆలపించగలరా? స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం లేదని వ్యక్తులు నేడు వందేమాతరానికి సంరక్షకులమని చెప్పుకుంటున్నారు. బీజేపీ పాలనలో వందేమాతరం స్ఫూర్తి ఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వ నిర్వాకాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వందేమాతరంపై చర్చ సాగిస్తున్నారు".

## నేడు ఎస్ఐఆర్‌పై చర్చ



న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వే, ఎన్నికలపై సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు చర్చను లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ అంశంపై లోక్‌సభలో మొత్తంగా పది గంటల సమయం కేటాయించారు. కాంగ్రెస్ తరఫున కేసీ వేణుగోపాల్, మనీష్ తివారీ, వర్ష గైక్వాడ్, మొహమ్మద్ జావైద్, ఉజ్వల్ రామన్ సింగ్, ఇషా ఖాన్ చౌదరి, మల్లు రవి, ఇమ్రాన్ మసూద్‌లు మాట్లాడతారు. తర్వాత ప్రభుత్వం తరఫున కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ బుధవారం చర్చకు సమాధానం ఇవ్వనున్నారు. చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ', ఎన్నికల కమిషన్ జవాబుదారీతనం అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశముంది. ఓటర్ల జాబితాలో గణనీయమైన వ్యత్యాసాలు, ఎన్నికల విధానాలను తారుమారు చేయడం వంటి అంశాలపై ఇప్పటికే ప్రతిపక్షాలు కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించడం తెల్సిందే. మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో తీవ్రమైన తప్పిదాలు జరిగాయని, ఓటరు జాబితా సవరణ పేరిట పెద్ద ఎత్తున నిజమైన పౌరుల ఓట్లను తొలగించారని, నకిలీ ఓట్లను కలిపారని రాహుల్ గత కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. ఎస్ఐఆర్ కసరత్తు చాలా మంది బూత్ స్థాయి అధికారుల(బీఎల్ఓ) పాలిట శాపంగా తయారైందని, అందుకే తీవ్ర ఒత్తిడితో పలువురు చనిపోయారని విపక్షాలు ఆరోపి స్తున్నాయి. ఈ అంశాన్ని విపక్ష సభ్యులు సభలో లేవనెత్తేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది.

## ఇండిగో సంక్షోభంపై ఇండియా కూటమి ఆగ్రహం

న్యూఢిల్లీ

ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడును ఎంపీలు నిలదీశారు. సంక్షోభం జరుగుతున్నా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. టికెట్ల ధరలు రూ.50 వేలు, రూ.60 వేలు, రూ.75 వేలు, రూ.1 లక్ష ఏమిటని మండిపడ్డారు. తమ ప్రశ్నలకు మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పిన సమాధానాలపై ఆ ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి సూటిగా సమాధానం చెప్పకుండా ఏదేదో చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజ్యసభ నుంచి ఇండియా కూటమి ఎంపీలు వాకౌట్ చేశారు.

మరోపక్క జాతీయ మీడియాతో పాటు, అన్ని రాష్ట్రాల మీడియా ఫ్లాట్‌ఫామ్‌లలో జరిగే డిబేట్స్‌లో పాల్గొంటున్న వక్తలు, నెటిజన్లు కేంద్రమంత్రి రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. సోమవారం రాజ్యసభ జీరో అవర్‌లో పౌరవిమానయానశాఖపై పలువురు ఎంపీులు ప్రశ్నలు సంధించారు. వీరిలో సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్, అన్నాడీఎంకే వారున్నారు. ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ (ఏఎంఎస్ఎస్), ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు, ఇండిగో సంక్షోభం, టికెట్ల ధరలు, క్యాన్సిలేషన్ రీఫండ్ తదితర సమస్యలపై ఎంపీలు ప్రశ్నలు వేశారు. వీటికి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మౌఖిక సమాధానమిచ్చారు. 'ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను రూపొందించేముందు మేం అందరితో చర్చించాం. నవంబర్ 1 నుంచి రెండోదశ నిబంధనలు అమల్లోకి తెచ్చాం. అవి అమల్లోకి వచ్చాక నెలవరకు సర్వీసులు సజావుగా సాగాయి. డిసెంబర్ 3 నుంచే ఈ సమస్య తలెత్తింది. ఇండిగో అంతర్గత సమస్యల వలనే ఈ సంక్షోభం ఏర్పడింది' అని చెప్పారు. ఈ సమాధానాలపై ఎంపీలు రాంజీలాల్ సుమన్, ప్రమోద్ తివారీ, డాక్టర్ తంబిదొరై తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. . సంక్షోభం రాబోతోందని తెలిసి కూడా ముందే ఎందుకు అడ్డుకోలేకపోయారని నిలదీశారు. పైలెట్ రోస్టర్, క్రూ సిబ్బంది సమస్యల వల్లే విమాన సర్వీసులు రద్దయ్యాయని, తాము ప్రయాణికులకు భరోసా కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. మీరు ధరలను నియంత్రిస్తే నేను రూ.75 వేలు ఖర్చుచేసి టికెట్ ఎందుకు కొంటానంటూ అన్నాడీఎంకే ఎంపీ డాక్టర్ తంబిదొరై మంత్రిని ప్రశ్నించారు. ఇప్పటి వరకు 5,86,705 టికెట్లు క్యాన్సిల్ అయ్యాయని, వీటికి దాదాపు రూ.569 కోట్లు రీఫండ్ చేశారని మంత్రి సమాధానమిచ్చారు. తాము ఒకటి అడిగితే మంత్రి మరొకటి చెబుతున్నారంటూ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దేశవ్యాప్తంగా విమాన సంక్షోభం ఏర్పడితే దాన్ని అరికట్టడంలో కేంద్రమంత్రి పూర్తిగా వైఫల్యం చెందారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు రెండోదశవి నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తే డిసెంబర్ నెల మొదటి వారంలో ఇండిగో సంక్షోభం ఎందుకు ఏర్పడింది? వీటిపై మీకు ముందే తెలిసినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదా? మేం అడిగే వాటికి మీరెందుకు సూటిగా సమాధానం చెప్పటంలేదు..' అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీలు సభనుంచి వాకౌట్ చేశారు.

**రామ్మోహన్‌నాయుడిపై ఆగ్రహజ్వాలలు**

కేంద్రమంత్రిపై ప్రజల్లో ఇంకా ఆగ్రహజ్వాలలు తగ్గలేదు. జాతీయ మీడియాతో పాటు అన్ని రాష్ట్రాలకు చెందిన మీడియాలోను డుమ్మేట్లు పెట్టి కేంద్రమంత్రి రామ్మోహన్ తీరును ఎండగడుతున్నారు. లక్షలాదిమంది ప్రయాణికులు అష్టకష్టాలు పడుతుంటే మంత్రికి కనిపించడం లేదా అంటూ నిలదీస్తున్నారు. ఇండిగో సంక్షోభం రాబోతుందని ముందే తెలిసినా మంత్రి మౌనంగా ఎందుకు ఉన్నారంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. ఫ్లైట్‌క్యాన్సిల్ అయినప్పుడు క్షణాల వ్యవధిలో రీఫండ్ వచ్చేలా ఎందుకు చేయలేకపోయారంటూ మండిపడు తున్నారు. దేశంలోని అన్ని విమానాశ్రయాలు.. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లను తలపిస్తున్నాయని పేర్కొంటున్నారు. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులకు మంత్రి ఎందుకు భరోసా కల్పించలేదని నిలదీస్తున్నారు. కేంద్రమంత్రి తన పదవికి గౌరవంగా రాజీనామా చేయాలంటూ మీడియా డిబేట్లలో కూర్చున్న విశ్లేషకులు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం ఈ డిమాండ్ రోజురోజుకు పెరగడం గమనార్హం. కేంద్రమంత్రి తీరును ఎండగడుతూ ఎక్స్ వేదికగా నెటిజన్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## ఎక్కడ చమురు కొనాలనేది భారత్ ఇష్టం

మాస్కో

అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇతర దేశాలకు ముడిచమురును విక్రయించుకునేందుకు అవరోధాలను ఎదుర్కొంటున్న రష్యా.. భారత్‌ను చమురుకొనుగోళ్ల విషయంలో ఆకర్షిస్తోందన్న ఆరోపణలపై రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్ ఘాటుగా స్పందించింది. ఈ మేరకు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ సోమవారం మాస్కోలో మీడియాతో మాట్లాడారు. "భారత్ ఎల్లప్పుడూ సార్వభౌమ దేశమే. విదేశీ వాణిజ్య విధానాలు, నచ్చిన దేశం నుంచి చమురు వనరుల కొనుగోలు కార్యకలాపాల్లో భారత్ పూర్తిగా స్వీయనిర్ణయాలనే తీసుకుంటుంది. అందులో రష్యా వంటి మిత్రదేశాల పాత్ర ఉండబోదు. భారత్ తనకు లాభదాయకమైన చోటే ఇంధన కొనుగోళ్లు కొనసాగిస్తుంది. ఆ స్వేచ్ఛ భారత్ ఎప్పుడూ ఉంటుంది"అని పెస్కోవ్ అన్నారు. మీ వద్ద చమురు కొనుగోళ్లను పూర్తిగా తగ్గించుకోవాలంటూ భారత్‌పై అమెరికా తీవ్రస్థాయిలో ఒత్తిళ్లుచేస్తున్న నేపథ్యంలో భారతవైఖరి మారిందా? అన్న ప్రశ్నకు పెస్కోవ్ సమాధానమిచ్చారు.

# మహోన్నత ఘట్టం సాక్షాత్కరించిన రోజు డిసెంబర్ 9.. మాజీ ఎంపీ నామ

తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో!' నినాదంతో
ఢిల్లీని వణికించిన ఉద్యమం - మాజీ ఎంపీ నామ
పార్లమెంట్ వేదికగా తెలంగాణ బిల్లు కోసం పోరాడిన
రోజుల్ని గుర్తు చేసిన మాజీ ఎంపీ నామ..
తెలంగాణ పోరాటంలో అమరుల త్యాగాలను
తరతరాలకు తెలియజేయాలి.
మాజీ ఎంపీ నామ
డిసెంబర్ 9 'విజయ్ దివాస్' ఘనంగా జరపాలి ..
పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీ నామ పిలుపు

ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 8 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించి కేసీఆర్ గారి దీక్ష, తెలంగాణ పోరాటం, అమరుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాలుగా అనేక దశల్లో జరిగిన ఉద్యమంలో భాగంగా, స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలనే తుది సంకల్పంతో కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫలించిన మహోన్నత ఘట్టం సాక్షత్కరించిన రోజు డిసెంబర్ 9 అని నామ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగిందని నాటి తెలంగాణ పోరాటాన్ని, అమరుల త్యాగాలను నామ స్మరించుకున్నారు. చావు%-%బతుకుల మధ్య ఉన్న.. తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పానికి ఊపిరి పోసిన నాయకుడు కేసీఆర్‌ది"తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా ఉప్పొంగించిన ఘనత కేసీఆర్‌దేనని నామ పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి, నిమ్స్ ఆస్పత్రిలో చావు%-%బతుకుల మధ్య ఉండి కూడా తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పాన్ని ఊపిరి పోస్తూ ముందుకు నడిపిన నాయకుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. నాడు పదిహేనవ లోక్‌సభలో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా, తెలంగాణ రైతు బిడ్డగా పార్లమెంట్‌లో జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో స్వయంగా కేసీఆర్ దీక్ష అంశాన్ని లేవనెత్తి సభలో చర్చకు తీసుకురావాలని పోరాడానన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సహచర సభ్యుడు, ఒక ఉద్యమ నాయకుడు ఆమరణ నిరాహార దీక్షలో ఉండి చావు బతుకుల మధ్య ఆస్పత్రిలో ఉన్నారని, ఆ దీక్షను విరమింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆ సమావేశంలో తాను స్పష్టంగా చెప్పానన్నారు. తాను వ్యక్తం చేసిన అభిప్రాయానికి అన్ని పార్టీల వారు మద్దతు తెలిపారని, నాడు బీజేపీ తరఫున దివంగత నేత సుష్మా స్వరాజ్ కూడా ఈ అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రస్తావించారన్నారు. దీక్షలో ఉన్న కేసీఆర్ పరిస్థితిని పార్లమెంట్ వేదికపై గట్టిగా ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని నిరంతరం గళమెత్తామని తెలిపారు. అంతేకాకుండా స్పీకర్ ఫార్మాట్‌లో తాను, కేసీఆర్ ఇద్దరం కూడా రాజీనామా పత్రాలు సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్‌లో గళమెత్తి, సభను స్థంభింపజేసిన రోజులవని తెలియజేసారు. ఆ పోరాటాల ఫలితంగానే తెలంగాణ బిల్లు ముందుకు వచ్చి రాష్ట్ర ఆవిర్భావానికి దారి తీసిందని స్పష్టం చేశారు.దతెలంగాణ చరిత్రను తరతరాలకు గుర్తు చేయాలి తెలంగాణ రైతు బిడ్డగా బిల్లు పై తొలి ఓటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు నిరంతరం తమ వాణి



వినిపించారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమం ఉప్పొంగి, ఢిల్లీ మెడలు వంచి చివరికి తెలంగాణ సాధించామన్నారు, తెలంగాణ బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వేళ స్వరాష్ట్రం కోసం తెలంగాణ రైతు బిడ్డగా తానే తొలి ఓటు వేసిన విషయాన్ని నామ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తీసుకొచ్చారని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువరాదన్నారు. అందుకే డిసెంబర్ 9 'విజయ్ దివాస్'ను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఉద్యమ చరిత్రను ప్రజలకు గుర్తు చేయాలని నామ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ప్రజల చూపు ఎం.ఐ.ఎం పార్టీ వైపు

**కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తన సత్తా చూపి బోతుంది**
**ఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా కరీంనగర్ అధ్యక్షులుసయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**కోరుట్ల :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తన సత్తాను చూపబోతుంది, ఎంఐఎం పార్టీ నాయకులు చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు ఆకర్షితులైప్రజలు భారీ సంఖ్యలో ఎంఐఎం పార్టీలో చేరుతున్నారని, నేడు ప్రజలు చూపు ఎంఐఎం పార్టీ వైపు ఉందని ఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా కరీంనగర్ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆన్నారు.సోమవారంకోరుట్ల పట్టణంలోని 19వ వార్డు ప్రజా సేవకుడు అబ్దుల్ రషీద్ (ఎన్ఆర్ఐ) ఎంఐఎం పార్టీలో చేరారు . ఈసందర్భంగా ఆయన ను ఖండువ కప్పి పార్టీలో స్వాగతిం చారు .అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పట్టణంలోని అన్ని వార్డులలో తమ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు ఆయన తెలిపారు.దీని కొసం ఎంఐఎం పార్టీ నాయకులు అందరూ ఇప్పటినుండే తమ తమ వార్డులలో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరుంటూ వారి యొక్క కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వార్డులలో వీధిలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న దాని పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు .అలాగే మున్సిపల్ కి సంబంధించిన సమస్యలను ప్రజల దగ్గరుండి తెలుసుకొని మున్సిపల్ అధికారులు చేత ఆ పనులను సక్రమంగా చేయుటకు చర్యలు చేపట్టాలని ఆయన నాయకులు ఆదేశించారు .అలాగే అబ్దుల్




రషీద్ వార్డ్ నెంబర్ 19 లో ప్రజాసేవ కార్యక్రమాల్లో ఎప్పుడు ముందు ఉంటారని వారి సేవలు వార్డులో చాలా ఉన్నాయని ప్రజలందరూ ఏ సమస్య వచ్చిన ఆయనకి సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల,మెట్ పల్లి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రఫీ, మొహమ్మద్ అఖిల్ మోహియోద్దీన్,కార్యదర్శి అబ్దుల్ వాజిద్, నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రహీం, మహమ్మద్ నిజాముద్దీన్, సురేష్, ఖలీమ్ సహాయ కార్యదర్శి అబ్దుల్ హఫీజ్ ఖురేషి, యూత్ ఐకాన్ మొహమ్మద్ సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను నిస్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించాలి

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహా న్ ఐపీఎస్.మూడు విడుతలుగా జరుగుతున్న గ్రామపంచా యతీ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజు వనపర్తి జిల్లాఎస్పీ, ఏ ఆర్ అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లలతో జోగులంబ జోన్ డిఐజి కార్యాలయంలో డీఐజీ ఎల్ఎస్, చౌహన్ ఐపీఎస్. సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిఐజి మాట్లాడుతూ... ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమాలని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా సరిహద్దుతో ఉన్న నేపథ్యంలో అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్ట్ ద్వారా అడ్డుకోవాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల నందు ఎక్కువ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులలో సాయిద సిబ్బందిని సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. ఎన్నికలలో సమస్యలను సృష్టించే వారిని బైండోవర్ చేస్తూ ఉండాలి అన్నారు, ప్రజలలో నమ్మకం పెంచేందుకు మరియు ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల ధైర్యం నింపాలన్నారు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల నమ్మక పెంచాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 30 పోలీస్




యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి అని తెలిపారు. ఎన్నికల పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. విడిసి ఆలాగడాలను అరికట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఇలాంటి శాంతిభద్రతల సమస్యలు సమస్యలు తలెత్తకుండా రూట్ మొబైల్ లను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకోవాలన్నారు. గ్రామాలలో ఎన్నికలు నిర్వహించకుండా వేలం పాటలు వేసే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఎక్కువ సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేస్తూ కట్టడం చేయాలన్నారు. సెల్ఫోన్ నెట్వర్క్ లేని సందర్భంలో విహెచ్ఎఫ్ సెట్ ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను నిర్మించాలని తెలిపారు. పోలీస్టేషన్ల వారిగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న విషయాలను తెలుసుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రత్యక్ష పరీక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రభావితం చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టకూడదు అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతని అన్నారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్ వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరుసీఐ, శివకుమార్ జిల్లా పోలీసు అధికారులు సిఐలు పాల్గొన్నారు.

## గండగల పాడు గ్రామంలో విత్తన మొక్కజొన్న

సాగుచేయు రైతులకు వైరా మండల వ్యవసాయ అధికారి మయాన
మంజు ఖాన్ అధ్యక్షతన సీడ్ మొక్కజొన్న సాగు చేయు రైతులకు
సీడ్ కంపెనీ ఏజెంట్స్
ద్వారా రైతులకు అగ్రిమెంట్ బాండ్ పేపర్లను రైతులకి అందచేసిన..
మండల వ్యవసాయ అధికారి మయాన మంజు ఖాన్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా డిసెంబర్ 8** వైరా మండల పరిధిలోని గండగల పాడు గ్రామంలో విత్తన మొక్కజొన్న సాగుచేయు రైతులకు వైరా మండల వ్యవసాయ అధికారి మయాన మంజు ఖాన్ అధ్యక్షతన సీడ్ మొక్కజొన్న సాగు చేయు రైతులకు మరియు సీడ్ కంపెనీ ఏజెంట్స్ ద్వారా రైతులకు అగ్రిమెంట్ బాండ్ పేపర్లను రైతులకి ఇప్పించడం జరిగిందన్నారు . సింజంట కంపెనీ మరియు పయనీర్ కంపెనీ సంబంధించినటువంటి ఏజెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి కంపెనీల నుండి పొందిన విత్తన మొక్కజొన్న సాగు చేయ రైతులకు మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన అగ్రిమెంట్ పేపర్లను రైతులకు అందజేయడం జరిగింది . దీని ద్వారా రైతులు నష్టం వాటిల్లినట్లయితే కంపెనీలు రైతులకు నష్టపరిహారం అందించే విధంగా రూపొందించి రైతులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మేడా రాజేష్ మరియు సింజంట,పైనీర్ కంపెనీల ఏజెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి**

**కోరుట్ల :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని,ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలనిజెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి సూచించారు.సోమవారం మల్లాపూర్ మండలం లో జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి ఆద్వర్యంలో ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పిసి ఈవో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని,ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి చిన్న అంశాన్ని,అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఈవో పి. నరేష్, ఎంపిడివో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**జగిత్యాల :** ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సోమవారం రోజున సారంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాల న్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క "బ్యాలెట్ పత్రం" కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్కు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా నోడల్ అధికారి రవి కుమార్, ఎంపీడీఓ సలీం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాలల క్రైస్తవ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా ప్రవీణ్

**జగిత్యాల :** భారత జాతీయ మాలల క్రైస్తవ ఐక్యవేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు. సోమవారం జగిత్యాల లో జాతీయ మాలల ఐక్య వేదిక సమావేశం అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర నాయకులు హాజరుకాగా ఇదే వేదికగా జాతీయ మాలల క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులుగా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు. అనంతరం మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ కుల సంఘాల్లో ఐక్యత లేకుంటే మనుగడ సాధించడం కష్టమన్నారు. తన నియామకానికి కృషి చేసిన మ్యాదరి శ్రీహరికి, రాష్ట్ర నాయకులకు ప్రవీణ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సాల్మన్ సురేందర్, ప్రసన్న కుమార్, బాబు తదితరులున్నారు.

## స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు**
**అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి.**

**జగిత్యాల :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ అన్నారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాబితా పూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ సుధాకర్ మాట్లాడుతూ. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందిం చడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుత గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharарekhadaily@gmail.com